# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

16.9.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 93 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









## ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడి

- దోషికి 21ఏళ్ల జైలు.. 30వేల జరిమానా

04



# వీధి దీపాలకు సోలార్ పవర్

## నిర్వహణ కోసం టెండర్లు పిలవాలి



- ఐఐటీ సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

రాష్ట్రంలో వీధి దీపాల నిర్వహణ కోసం టెండర్లు పిలవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి అని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని, రాష్ట్రంలోని అన్ని వీధి దీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేసి, ఏఐతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడానికి ప్రణాళికలు చేయాలని ఆదేశించారు.

**హైదరాబాద్, సెప్టెంబరు 15:** వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 2 లో

## కాలేజీల బంద్

- ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన
- సీఎం రేవంత్‌తో భట్టి, శ్రీధర్ బాబుల సమీక్ష

02



## కవితతో విష్ణువర్ధన్ రెడ్డి భేటీ

- జూబ్లీహిల్ ఉప ఎన్నికపై మంతనాలు

03

## విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

- ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లింపులో అలసత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి ఆగ్రహం

03



## వక్ఫ్ సవరణ చట్టంపై కీలక ఆదేశాలు

పలు సవరణల్లో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు

చట్టసవరణను నిలిపివేయాలన్న పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ

04




## చట్టబద్ధత లోపిస్తే ప్రక్రియను రద్దు చేస్తాం

కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక

బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

04

## పార్టీ మారిన పదిమందిపై వేటేయండి

- స్పీకర్‌ను కోరిన బీఆర్ఎస్ పార్టీ
- అదనపు కార్యదర్శికి ఆధారాలు సమర్పించిన జగదీశ్ రెడ్డి

03





## మరో మూడ్రోజులు భారీ వర్షాలు

- వాతావరణశాఖ హెచ్చరిక

02

## అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

- అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం

02



ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



## రాష్ట్రానికి సరపడా యూరియా కేటాయించండి

- కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి

02

## కళాశాలల యాజమాన్యలతో చర్చలు సఫలం

నేటి నుంచి యథావిధిగా కాలేజీలు

దీపావళిలోగా 1200 కోట్లు విడుదల

మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్

04



## గిరిజన ఆచారాల మేరకే మేడారం అభివృద్ది

- పూజారుల సూచనలతోనే పనులు
- విమర్శకులు హద్దులు మీరొద్దన్న సీతక్క

03

## ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల

02



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...
2 కరీంనగర్ మంగళవారం 16 సెప్టెంబర్ 2025

# వీధి దీపాల నిర్వహణకు టెండర్లు పిలవండి

మొదటి పేజీ తరువాయి



ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు– అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి –టె–ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ– వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు–, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు–ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# మరో మూడ్రోజులు భారీ వర్షాలు

## వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్,సెప్టెంబరు15:** తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం సిద్దిపేట, రంగారావెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్‌తో పాటు– పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట గ్రామంలో 24.5 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోదైంది.

# అమీర్‌పేట, టోలీచౌక్ పాస్‌పోర్టు కేంద్రాల మార్పు

## ఎంజీబీఎస్ మెట్రోకు మారిన అమీర్ పేట

## రాయ్‌దుర్గకు మారిన టోలీచౌక్ కేంద్రం




**హైదరాబాద్,సెప్టెంబరు15:** నగరంలోని రెండు పాస్‌పోర్ట్ కార్యాలయాల అడ్రస్‌లు, వాటి పేర్లుమారాయి. అమీర్‌పేట, టోలీచౌకీ పాస్ పోర్టు కార్యాలయాలను మార్చారు. ఈ రెండు మంగళవారం నుంచి కొత్త కార్యాలయాల్లో పనిచేస్తాయని పాస్‌పోర్ట్ అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని రెండు పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు ప్రస్తుతం ఉన్న చోటి నుంచి వేరే చోట్లకు మార్చబడుతున్నాయి. అమీర్‌పేట్, టోలీచౌకీ ప్రాంతంలోని పాస్ పోర్ట్ సేవా కేంద్రాలు కొత్త ప్రదేశాలకు మారాయి. సెప్టెంబర్ 16 నుంచి అమీర్ పేట్ ఆదిత్య ట్రేడ్ సెంటర్ లోని పాస్ పోర్ట్ కేంద్రం ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ వద్దకు మార్చబడింది. ఇదే సమయంలో టోలీచౌకీ షేక్ పేట్ నాలా ఆనంద్ సిలికాన్ చిప్ వద్ద ఉన్న పాస్ పోర్ట్ సేవా కేంద్రాన్ని రాయదుర్గం ప్రాంతంలోని పాత ముంబై రోడ్ సిరి బిల్డింగ్‌లోకి మార్చబడింది. మంగళవారం నుంచి కొత్తగా మార్చబడిన ప్రాంతాల నుంచి ఇవి సేవలను అందిస్తాయని విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది.

# ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడి

## దోషికి 21ఏళ్ల జైలు.. 30వేల జరిమానా

**నల్గొండ, సెప్టెంబరు 15:** ఎనిమిదేళ్ల బాలికపై లైంగికదాడి కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. దోషి దోమల రాముకు 21 ఏళ్లు జైలు శిక్ష, రూ.30 వేలు జరిమానా విధించింది. ఈ ఘటనపై 2018 ఫిబ్రవరిలో చిట్యాల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. 2022 నుంచి నల్గొండ పోక్సో కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి సోమవారం తీర్పు వెలువరించారు. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు.

# కొడంగల్‌లో సీఎం నివాసం ముట్టడికి యత్నం

**వికారాబాద్,సెప్టెంబరు 15:** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలు యత్నించారు. అయితే పోలీసులు అడ్డుకుని వీరిని అదుపులోకి తీసుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి 300 మంది అంగన్వాడీ కార్యకర్తలు.. సీఎం నివాసం ముట్టడి కోసం కొడంగల్ వచ్చారు. స్థానిక బస్టాండ్‌లో నిరసన తెలిపారు. అనంతరం సుమారు 40 మంది సీఎం ఇంటి ముట్టడికి యత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.



# అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు

## అక్రిడేషన్ కార్డులపై విధివిధాలు రూపొందించాలి

## అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశం



**హైదరాబాద్,సెప్టెంబరు15 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ???పిఆర్ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్‌వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టుల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హైపవర్ కమిటీని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జిఓ జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని కూడా పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమార్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి కాలేజీల బంద్

## ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన

## సీఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు 15:** ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, ఐటీశృాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించు కున్నట్లు– స్పష్టంగా తేలినట్టు– తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు– దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలించేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# రాష్ట్రానికి సరపడా యూరియా కేటాయించండి

## కేంద్ర కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాకు తుమ్మల వినతి



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15:** రాష్ట్ర అవసరాలకు సరిపడా యూరియా వీలైనంత త్వరగా కేటాయించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీ లో కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాని కలిసి కోరినట్లు వెల్లడించారు. దేశీయ యూరియా ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేని నేపథ్యంలో విదేశాల నుండి దిగుమతియ్యే యూరియాలో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని కార్యదర్శి తెలిపారు. తెలంగాణ రైతుల అవసరాలకు సరిపడా యూరియాను వీలైనంత త్వరగా కేటాయించి, పంపిణీ అయ్యేలా చూడాలని ఢిల్లీలోని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ కార్యదర్శి రజత్ కుమార్ మిశ్రాను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ రైతులకు సరిపడా యూరియాను ఈ పది రోజుల్లో సరఫరా చేయాలని, వివిధ కారణాలతో యూరియా దిగుమతి ఆశించిన స్థాయిలో లేదని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ప్రస్తుతం రాష్ట్రంలో సాగులో ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి వంటి ప్రధాన పంటలకు యూరియా అత్యవసరం. ముఖ్యంగా ఈ పదిహేను రోజులు వ్యవసాయ సీజన్‌లో కీలకమైనవి. ఈ సమయంలో రైతులకు ఎరువులు అందుబాటు–లో లేకపోతే పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి. అందువల్ల యూరియా సరఫరా నిరంతరంగా కొనసాగేలా చూడాలని కేంద్రాన్ని కోరాం' అని తెలిపారు. అలాగే అంతకు ముందు నెలల్లో ఏర్పడిన యూరియా లోటు–ను పూడ్చే విధంగా ఈ నెలలో 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరామని చెప్పారు. అలాగే రానున్న 10 రోజుల్లో మరో లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాలని కోరగా.. ఈ వారంలో 80 వేల మెట్రిక్ టన్నులను సరఫరా చేస్తామని రజత్ కుమార్ మిశ్రా చెప్పారని అన్నారు. ఓడల ద్వారా 40 వేల మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసిందని మంత్రి అన్నారు. ఈ కేటాయించిన యూరియా త్వరలోనే రాష్ట్రానికి చేరుకుంటుందని, దీంతో తెలంగాణ రైతుల యూరియా కష్టాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, సెప్టెంబర్ మొదటి 15 రోజులలోనే 1,04,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసినట్లు– అవుతుందని మంత్రి వివరించారు. మిగతా మొత్తం కూడా పంపించడానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రిగారు అన్నారు. దేశీయ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోయినా, దిగుమతుల ద్వారా తెలంగాణకు ప్రాధాన్యత ఇస్తామని కేంద్ర కార్యదర్శి హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

# ఫీజు రియంబర్స్‌మెంటులో ఇంత నిర్లక్ష్యమా?

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల



**హుజూరాబాద్, సెప్టెంబరు 15 :** తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలకు గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తోందని అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో రూ.9 వేల కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నట్లు చెప్పారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వల్ల చాలా నష్టం జరుగుతోందని ఆరోపించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీ విద్యార్థులకు వందశాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి.. పాత విధానంలోనూ రీయింబర్స్‌మెంట్ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినప్పుడు పాత బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంత బాధ్యత లేని ప్రభుత్వాన్ని చూడలేదు. సమస్యలు పరిష్కరించకపోతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదు. రాష్ట్రానికి కావాల్సిన యూరియాను ఒక సంవత్సరం ముందు నిల్వ చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత తలెత్తింది. కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టకుండా ఎరువులు వచ్చే మార్గంపై దృష్టి పెట్టాలని ఈటల సూచించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరం

- ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లింపులో అలసత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి ఆగ్రహం



**మంచిర్యాల, సెప్టెంబరు 15:** ఫీజు రీయంబర్స్ మెంట్ బ్రాండ్ అంబాసిడర్లం తామేనని సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ నేతల నిర్వాకంవల్లే కాలేజీలు మూతపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మూసీ సుందరీకరణ, ఫోర్త్ సిటీ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు కనబడటం లేదా? రాష్ట్ర బడ్జెట్ లో నుండి రూ.8 వేల కోట్ల రూపాయలు చెల్లించలేరా? అంటూ ప్రశ్నించారు. మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథరావులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంవల్ల రాష్ట్రంలోని 15 నుండి 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యే పరిస్థితి ఏర్పడింది. గత పదేళ్లపాటు కేసీఆర్ ఫీజు రీయంబర్స్ మెంట్ ఇయ్యక తిప్పలు పెట్టారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కు బ్రాండ్ అంబాసిడర్ మేమేనని ఇన్నాళ్లు సంకలు గుద్దుకున్న కాంగ్రెసోళ్లు 20 నెలలుగా ఆ బకాయిలియ్యకుండా మోసం చేస్తున్నరు. ? కేసీఆర్‌కు, మీకు తేడా ఏముంది? పంజాబ్ పోయి చెక్కులిచ్చి బౌన్స్ చేసి తెలంగాణ పరువును బజారున పడేస్తే.. ఈ కాంగ్రెసోళ్లు టోకెన్ల మీద టోకెన్లు ఇస్తూ మోసం చేస్తున్నరే తప్ప పైసా ఇయ్యడం లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ పై ఆధారపడి ఈ రాష్ట్రంలో ఏటా 15 లక్షల మందికిపైగా పేద విద్యార్థులు డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్, ఎంబీఏ, ఎంసీఏ వంటి ఉన్నత కోర్సులను చదువుకుంటున్నరు. నాలుగైదు ఏళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ పైసలు చెల్లించకపోతే వాళ్ల పరిస్థితి ఏంది? ఫీజు రీయంబర్స్ మెంట్ ఉందనే ఉద్దేశంతోనే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరిన విద్యార్థులు ఇయాళ నడిరోడ్డున పడ్డరు. ఫీజుల కట్టకపోవడంవల్ల కాలేజీలు మెడపట్టి బయటకు నెట్టేస్తున్నయి. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ, మిస్ వరల్డ్ పోటీల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తున్నరు కదా? విద్యార్థుల కోసం 8వేల కట్టలేరా? కాలేజీలు బంద్ అయితే విద్యార్థులు ఎటు పోవాలి? వాళ్ల భవిష్యత్తును రోడ్డున పడేస్తారా? అని మండిపడ్డారు.

# డిమాండ్ కు అనుగుణంగా స్లాట్స్ పెంచేలా చూస్తాం

- పారదర్శకతతో పాస్ పోర్టు జారీ చేస్తున్న అధికారులకు అభినందనలు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




**కరీంనగర్, సెప్టెంబర్15:** పాస్ పోర్టు దరఖాస్తుదారుల డిమాండ్‌కు అనుగుణంగా కరీంనగర్‌లో బుకింగ్ స్లాట్లు పెంచేలా చూస్తామని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్‌లో ఆధునికరించిన రీజనల్ పాస్ పోర్టు నూతన కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో తెలంగాణలో ఐదు పాస్ పోర్టు జారీ కేంద్రాలు మంజూరు అయితే అందులో కరీంనగర్ ఒకటని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన కార్యాలయంలో హైదరాబాద్ ఆఫీస్ తరహా అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. 2022లో అప్పటి కేంద్ర మంత్రిని కలిసి ఈ పాస్పోర్ట్ కార్యాలయం అప్ గ్రేడ్ అయ్యేలా చూశానని అన్నారు. దేశవ్యాప్తంగా గతంలో కేవలం 150 పాస్ పోర్టు జారీ కేంద్రాలు మాత్రమే ఉండగా వీటి సంఖ్య ఇప్పుడు 550 కి చేరిందని తెలిపారు. గతంలో ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న పాస్పోర్టు ప్రక్రియ ఇప్పుడు సులభతరమైన విషయాన్ని గుర్తు చేశారు. కేవలం పది రోజుల్లోనే పాస్పోర్టు జారీ అవుతోందని తత్కాల్లో అయితే రెండు రోజుల్లోనే పొందవచ్చని తెలిపారు. కరీంనగర్ నుండి విదేశాలకు ఎక్కువమంది ఉపాధి ఉద్యోగం విద్య టూరిజం కోసం వెళ్తుంటారని, ఇప్పుడున్న స్లాట్ ను 500 స్లాట్ కు పెంచేలా కేంద్ర అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. పాస్‌పోర్టు జారీ ప్రక్రియ పారదర్శకతలో తెలంగాణ ఐదో స్థానంలో ఉండడం గొప్ప విషయమన్నారు. అందుకు కృషి చేస్తున్న పాస్ పోర్టు అధికారులు సిబ్బందికి అభినందనలు తెలిపారు. 2024లో 9 లక్షలా 500 పాస్‌పోర్టులు తెలంగాణలో జారీ అయ్యాయని అన్నారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 2009-14 లో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు పాస్ పోర్ట్ కార్యాలయాన్ని తీసుకొచ్చి మున్సిపల్ భవనంలో ప్రారంభించామని అన్నారు. ఇక్కడికి పాస్ పోర్ట్ ఆఫీస్ రావడానికి ఢిల్లీలో ఎంతో ప్రయత్నించానని అన్నారు. ఇప్పుడు పాస్ పోర్ట్ కార్యాలయంలో 250 స్లాట్స్ తో నడుస్తున్నదని, కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తో 500 స్లాట్స్ ఇచ్చే మౌలిక సదుపాయాలు ఈ కార్యాలయానికి తీసుకొచ్చారని అన్నారు. అదేవిధంగా ఇప్పుడున్న 250 స్లాట్స్ ను దానిని 500 స్లాట్స్ చేయాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయం ద్వారా త్వరగా పాస్ పోర్ట్ పని పూర్తవుతోందని తెలిపారు. పాస్ పోర్ట్ కార్యాలయానికి స్థల సేకరణ పూర్తి చేసుకొని సొంత భవనం నిర్మించుకోవలసిన అవసరం ఉందన్నారు. పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ఆధునీకరించిన కేంద్ర మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పాస్‌పోర్టు ఆఫీసర్ స్నేహజ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారిన పదిమందిపై వేటేయండి

- స్పీకర్‌ను కోరిన బిఆర్ఎస్ పార్టీ
- అదనపు కార్యదర్శికి ఆధారాలు సమర్పించిన జగదీశ్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబరు 15:** పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినట్లు- బిఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. శాసనసభ ప్రాంగణానికి వెళ్లిన ఆ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు శాసనసభ అదనపు కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని కలిశారు. తమ పార్టీ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరినట్లు- ఆధారాలు అందించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణను అధికారులు మాకు తెలియజేశారు. వారి వివరణపై భారత రాష్ట్రసమితి పార్టీ నిర్ణయం చెప్పాలని మాకు మూడు రోజులు గడువు ఇచ్చారని అన్నారు. మేం సుప్రీంకోర్టుకు వెళ్ళడంతో ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. స్పీకర్ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దాంతో కొంతమంది ఎమ్మెల్యేలు 'మేం అమాయకులం, కేసీఆర్‌పైన నమ్మకం ఉంది' అని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. దాంతో స్పీకర్ పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాధానాన్ని మాకు పంపిస్తూ మూడు రోజుల్లో మమ్మల్ని సమాధానం ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఎక్కువ రోజులు సమయం ఇచ్చిన స్పీకర్ మాకు మాత్రం మూడు రోజులే సమయం ఇచ్చారు. స్పీకర్ గడువు ఇచ్చిన మూడు రోజుల్లోనే మేం సమాధానం ఇచ్చాం' అని అన్నారు. మేం పార్టీ మారలేదని, సీఎం దగ్గరకు వెళ్తే మా మెడలో మూడు రంగుల కండువా కప్పారని పార్టీ మారిన ఎమ్మెల్యేలు అమాయకంగా చెప్పారు. వారు అమాయకత్వాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాల్లో పదిమంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం మాటలను ఏఐ ద్వారా ఏమైనా మార్ఫింగ్ చేశారా.. నా నియోజకవర్గంలో సమస్యలు ఉన్నాయంటే సీఎం మా ఇంటికి వచ్చారని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్‌పై నమ్మకం ఉంటే కేసీఆర్ ఫోటో, కేసీఆర్ కండువా ఉండాలి కదా..? అభివృద్ధి కోసం సీఎంను కలిసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి రాహుల్ గాంధీ, మహేష్ కుమార్ గౌడ్‌ను ఎందుకు కలిశారని ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ 'నేను నియోజకవర్గ అభివృద్ధి కోసం వెళ్తే సడెన్‌గా సీఎం కండువా కప్పారని చెప్పారు. మరి సంజయ్ పేపర్ ప్రకటనల్లో కాంగ్రెస్ నేతలు ఎందుకు ఉన్నారు..? గాంధీ భవన్, కాంగ్రెస్ పార్టీ మీటింగ్స్ లో పాల్గొంటే అభివృద్ధి ఎట్లా అవుతుంది..? వ్యక్తిగత ప్రయోజనాల కోసం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. మేము తప్పుచేసి పార్టీ మారామని నియోజకవర్గ ప్రజల ముందు ఒప్పుకోవాలి. మేం పార్టీ మారలేదని కేసీఆర్ దగ్గర పిటిషన్ పెట్టు-కోండి. నోటీ-సులు వచ్చాక కేసీఆర్ దగ్గరకు రావాల్సిన పదిమంది ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డి దగ్గరకు ఎందుకు వెళ్లారు..? ఎన్ని చేసినా పదిమంది ఎమ్మెల్యేలు తప్పించుకోలేరు. వాళ్లు దొరికిపోయిన దొంగలు. సీఎం రేవంత్ రెడ్డి మూటలతో దొరికి తప్పించుకున్నారు. మేం తప్పించుకోలేమా అని ఎమ్మెల్యేలు అనుకుంటు-న్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ. పదిమంది ఎమ్మెల్యేలు ఇక్కడ తప్పించుకున్నా కోర్టు ముందు తప్పించుకోలేరు' అని అన్నారు. ఉప ఎన్నికలు రావడం ఖాయం. మీకు రాజకీయ భవిష్యత్ లేకుండా ప్రజలు చేయడం ఖాయం. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ విదేశాల్లో ఉండటంతో వచ్చిన తర్వాత స్పీకర్‌కు ఆధారాలు సమర్పిస్తారు. కోర్టు ఇచ్చిన గడువులోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి. కోర్టు గడువు ఉన్నందున ఎక్కువ రోజులు సమయం లేదని, మూడు రోజుల్లో చెప్పాలని స్పీకర్ మమ్మల్ని కోరారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫోటోలను మీడియా మార్ఫింగ్ చేసిందా...? బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మారారు అని మీడియాలో వచ్చింది కదా..? ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ- చేసినా ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదు. పదిమంది ఎమ్మెల్యేలపై చర్యలు త్వరగా తీసుకోవాలని మేం కోరుతున్నాం' అని జగదీష్‌రెడ్డి అన్నారు.



# కవితతో విష్ణువర్ధన్ రెడ్డి భేటీ

## జూబ్లీహిల్ ఉప ఎన్నికపై మంతనాలు

**హైదరాబాద్,సెప్టెంబరు 15:** మాజీ ఎమ్మెల్యే, దివంగత పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్ సెగ్మెంట్ ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో వీళ్లిద్దరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. పీజేఆర్ వారసుడిగా రాజకీయ అరంగేట్రం చేసిన విష్ణువర్ధన్ రెడ్డి ఖైరతాబాద్ నుంచి 2008లో నిర్వహించిన ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తర్వాత 2009లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన విష్ణు ఓటమి చెందారు. అప్పుడు దివంగత గోపీనాథ్ బీఆర్ఎస్ తరఫున విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో మరోసారి టికెట్ ఆశించినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నిరాకరించడంతో ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌కు రాజీనామా చేసి కేసీఆర్‌ను కలిసి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ లో చేరినప్పటికీ రాజకీయంగా మాత్రం అంత చురుకుగా ఉండటం లేదు. మాగంటి మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు రావడంతో బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న విష్ణును కవిత కలుసుకోవడం ఆసక్తిగా మారింది. వీళ్లిద్దరి మధ్య ఉప ఎన్నికపైనే ప్రధానంగా చర్చ జరిగినట్టు- సమాచారం. మీటింగ్ తర్వాత బయటికి వచ్చిన విష్ణు మీడియాతో మాట్లాడారు. తాను కేటీ-ఆర్ వెంటే ఉంటానని, పెద్దమ్మ ఉత్సవాలకు ఆహ్వానించేందుకు మాత్రమే కవిత ఇంటికి వెళ్లినట్టు- చెబుతున్నారు. అనంతరం జరిగిన వెంగళరావ్ నగర్ డివిజన్ సమావేశంలోనూ విష్ణు పాల్గొన్నారు.

## ఫీజురియంబర్స్‌మెంట్లో కమిషన్ల కక్కుర్తి: కవిత

చదువులను కాంగ్రెస్ కమీషన్ల సర్కారు కాలరాస్తోందని ఎంఎల్ సి కవిత మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను తెలంగాణ ప్రభుత్వం ఎగవేస్తుందని దుయ్యబట్టారు. సోమవారం ఆమె ట్వీట్ చేశారు. 20 శాతం కమీషన్లు ఇస్తేనే రీయింబర్స్ మెంట్ బకాయిలు ఇస్తామని ప్రభుత్వంలోని కొందరు డిమాండ్ చేస్తున్నారని... దీంతో కాలేజీల యాజమాన్యాలు ఆవేదన చెందుతున్నాయని ఆరోపణలు చేశారు. కమీషన్ల కోసమే బకాయిలు ఏళ్లకేళ్లుగా పెండింగ్ లో పెట్టారని, ఇప్పటికే కాలేజీలు నడపలేక యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయాయని వివరించారు. కాలేజీలు మూతపడితే చదువుకు ఆడబిడ్డలు దూరం కానున్నారని ఆవేదని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని గప్పాలు కొట్టి ఆడబిడ్డలను చదువులకు దూరం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# కేటీఆర్ పరువునష్టం దావాపై బండి సంజయ్‌కు సమన్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 15:** కేంద్రమంత్రి బండి సంజయ్‌పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీఆర్ ఇటీవల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు రూ.10 కోట్లు- చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.

# మంచిర్యాలలో వందేభారత్‌కు హాల్ట్

**మంచిర్యాల,సెప్టెంబర్ 15 :**వందేభారత్ రైలు స్టాపేజీతో మంచిర్యాల జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందేభారత్ స్టాపేజీని కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. పార్లమెంట్‌లో తనకు అవకాశం వచ్చినప్పుడు మొదటి విషయం మంచిర్యాలలో వందేభారత్ ఆపాలని ప్రస్తావించినట్లు- ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. రైల్వే అనుసంధానం ద్వారా ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మంత్రి వివేక్ వెల్లడించారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో నిర్వహణ లోపాలతో ఇక్కడి రైతులకు యూరియా ఇబ్బందులు తప్పట్లేవని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణకు అన్ని రకాల నిధులు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు.

# గిరిజన ఆచారాల మేరకే మేడారం అభివృద్ధి

ములుగు,సెప్టెంబర్ 15(ఆర్ఎన్ఎ): పగిడిద్దరాజు, గోవిందరాజు వంశస్తుల ఆచారాలు, సంప్రదాయాల ప్రకారమే మేడారం సమ్మక్క- సారలమ్మ ఆలయ నిర్మాణ పనులు ఉంటాయని మంత్రి సీతక్క తెలిపారు. వెయ్యేళ్ల చరిత్ర గల మేడారం దేవాలయ విశిష్టత మరో వెయ్యేళ్లపాటు- వెలుగొందేలా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ మేరకు మేడారం కీర్తి, గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసేలా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాల ప్రకారమే జరుగుతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మేడారంలో పర్యటించి సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణ, అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి విషయానికి కొస్తే డిజైన్ రూపకల్పనలో ఎవరి ప్రమేయం ఉండదు. పూజారులు, స్థానికుల అభిప్రాయం మేరకే డిజైన్లు రూపొందిస్తాం. పూజారుల ఆలోచనల మేరకే ఆయన అభివృద్ధికి అడుగులు వేస్తాం. సమ్మక్క-సారలమ్మ తల్లులపై సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో నమ్మకం ఉంది. తల్లుల దీవెనలతో ఇక్కడి నుంచి పాదయాత్ర చేసి తాను అధికారంలోకి వచ్చినట్టు- ముఖ్యమంత్రి ఎన్నోసార్లు చెప్పారు. భక్తులకు మరింత సులభంగా తల్లుల దర్శన భాగ్యం కల్పించేందుకు పూజారుల సూచన మేరకు గుడి విస్తీర్ణాన్ని పెంచుతున్నామని వివరించారు. యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టి మహాజాతర లోపు నిర్మాణాలు పూర్తి చేస్తాం. ఆదివాసీ జాతి బిడ్డగా నేను, సమ్మక్క-సారలమ్మ తల్లుల భక్తుడిగా సీఎం రేవంత్ ప్రత్యేకంగా దృష్టి సారించి మేడారం గుడిని అభివృద్ధి చేస్తున్నాం. మేడారంలో భక్తులకు తల్లుల దర్శనంతోపాటు-, వారి త్యాగాల చరిత్రను తెలియచెప్పేలా ఏర్పాట్లు- చేస్తున్నాం. త్వరలోనే మేడారంలో రేవంత్ రెడ్డి పర్యటించి అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. పూజారులు చెప్పినట్లే నడుచుకుంటున్నాం. ఎక్కడా బయట వ్యక్తుల ప్రమేయం ఉండదు. తప్పుడు ప్రచారం చేస్తే తల్లుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని విమర్శకులను హెచ్చరించారు.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...

4 కరీంనగర్ మంగళవారం 16 సెప్టెంబర్ 2025


## సంపాదకీయం



# పాలకులు అధికార దాహం వీడాలి!

దేశంలో దాదాపు ఏడెనిమిదేళ్ల పాటు జీఎస్టీతో వాతలు పెట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు, అందులో కొంత తగ్గించి నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు అంటోంది. ఆషాడం సేల్ లాగా తగ్గించి అమ్ముకోవడం అన్నది గుర్తుకు వస్తోంది. నిజానికి జీఎస్టీ ప్రకటించినప్పుడు అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించారు. ఇప్పుడేమో రాబోయే తరం కోసం సంస్కరణ అంటున్నారు. ఇంతకాలం నెత్తీనోరు మొత్తుకున్నా జీఎస్టీ తగ్గించలేదు. ఇన్సూరెన్స్‌లపైనా జీఎస్టీ విధించారు. దాదాపు 11 ఏళ్ల తరవాత ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ..వారు అలా చేశారని..ఇలా చేశారని విమర్శిస్తూ పాలన సాగించడం సిగ్గుచేటు. జీఎస్టీ తగ్గింపులే కాదు...నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి. అలాగే ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి. యూరియ కొరతతో రైతులు నానా అగచాట్ల పడుతున్నా, వారు తిరుగుబాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇదో హెచ్చరికగా చూడాలి. రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. ధరలను అదుపు చేయడం, నిరుద్యోగం లేకుండా చూడడం, పండించిన ధాన్యం లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనేలా మార్కెట్ సౌకర్యం కల్పించడం చేయాలి. బంగారం ధరలు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ కారణాలు చూపి తప్పించుకోకుండా ఎందుకిలా పెరుగుతున్నాయో విశ్లేషించాలి. అలాగే రాజకీయ పెత్తనం తగ్గాలి. రాజకీయంగా ఎంపిలు, ఎమ్మెల్యలే జీతభత్యాలు తగ్గాలి. ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం 4–5 లక్షల మధ్య నెలవారీ చెల్లింపులు అధికంగా భావించాలి. డబుల్ పెన్షన్లు వెంటనే ఆగాలి. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఖర్చులు తగ్గించు కోవాలి. ఆస్తులు అమ్ముకోవడం ద్వారా ఆస్తులు సమకూర్చాలన్న భవన సరికాదు. పొరుగుదేశాల్లో ఆందోళనలు కనువిప్పు కావాలి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో ప్రజల తిరుగుబాటుకు కారణాలు తెలుసుకుని మనవద్ద కూడా అలాంటివి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. చిన్నదేశాల్లో అస్థిరతకు విదేశీ హస్తం కూడా కారణం ఉండవచ్చు. అయితే ప్రజల్లో అసంతృప్తి, అసహనం గూడుకట్టుకొని ఉండడం వల్లనే తిరుగుబాట్లు వస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో విదేశీ శక్తి కూడా తోడవుతుండవచ్చు. ఎందుకంటే ధరలు, అణచివేత, నిరుద్యోగం, రైతుల సమస్యలు ఇత్యాదివన్నీ ప్రజల్లో ఆందోళనకు కారణంగా చూడాలి. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు తన ప్రభుత్వానికి ఇబ్బంది ఏర్పడినప్పుడల్లా విదేశీ హస్తం అని నిందించేవారు. ఇప్పుడు మోడీ కూడా పదేపదే కాంగ్రెస్‌ను బూచిగా చూపి తప్పించుకో జూస్తున్నారు. ప్రభుత్వాలు, వ్యవస్థలలో అవినీతి పెరిగిపోవడం వల్లనే మన దేశం అభివృద్ధి చెందాల్సి నంతగా చెందలేదు. రాజకీయ లాలూచీ, అవినీతి కారణంగా దేశం భ్రష్టు పట్టిపోతోంది. రాజ్యాంగబద్ధ సంస్థలలో కూడా అవినీతి చొరబడటం వల్ల సామాన్యులకు న్యాయం దొరకని దుస్థితి ఏర్పడింది. వివేకా నందరెడ్డి హత్య జరిగి ఆరేల్లయినా తేల్చలేక పోయారు. సిబిఐ, ఇడి కేసులు కూడా ఏమీ తేల్చడం లేదు. కాళేశ్వరం,ఇ–కార్ రేసులో అవినీతిని నిగ్గు తేల్చడం లేదు. కేసులే అపరిష్కృ తంగా ఉన్నాయంటే న్యాయ వ్యవస్థపైన, ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందన్నది పాలకులు ఆలోచన చేయాలి. నేపాల్‌లో కేవలం ఒక్క కారణంతోనే తిరుగబాటు రాలేదు. ప్రభుత్వంపై ప్రజల్లో అప్పటికే అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది.అనేక అంశాలు ఇందుకు తోడయ్యాయి. శ్రీలంకలో కూడా ఆ దేశ అధ్యక్షుడి భవనంపై ప్రజలు దాడి చేసి అధ్యక్షుడి బెడ్ రూంలోనూ, స్నానాల తొట్టిలోనూ కూర్చొని ఫొటోలకు పోజులిచ్చారంటే ప్రభుత్వంపై ఎంత విరక్తి చెందారో అర్థం చేసుకోవచ్చు. ఆ తిరుగు బాట్ల తర్వాత శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాలు మాత్రం బాగుపడలేదు. గతంలో విప్లవాలన్నీ పాలకులు అవినీతి, అక్రమాలు,నిరంకుశంపైనే వచ్చాయి. మనదవేశంలో రోజువారీ కేసులన్నీ రాజకీయాల కు సంబంధించినవిగానే ఉంటున్నాయి. వాటి చుట్టే కోర్టు తీర్పులు తిరుగుతు న్నాయి. అనేక కేసుల్లో న్యాయం దక్కడం లేదన్న ఆందోళన ప్రజల్లో ఉంది. ఇవన్నీ కూడా మననం చేయాలి. సమీక్షించాలి. అందువల్ల న్యాయ వ్యవస్థపైనా ఇక్కడి ప్రజలు విశ్వాసం కోల్పోకుండా భరోసా నింపాలి. కొంతకాలంగా శ్రీలంక, నేపాల్..బంగ్లాదేశ్ దేశాలలో చోటుచేసుకున్న ప్రజల ధర్మాగ్రహం నుంచి మన పాలకులు, రాజ్యాంగ వ్యవస్థల అధిపతులు నేర్చుకోవాల్సిన పాఠాలు అనేకం ఉన్నాయి. మన దేశం భిన్న జాతులు, భిన్న మతాలు, భిన్న సంస్కృతులు, భిన్న భాషల సమాహారం కనుక ఆ చిన్న దేశాలలో వలే తిరుగుబాట్లు చేయరని నమ్మరాదు. రైతుల ఉద్యమాన్ని తక్కువగా చూడరాదు. ఇందిరాగాంధీ వంటి శక్తిమంతమైన నేత కూడా ప్రజాగ్రహానికి గురికాక తప్పలేదు. ఎందుకంటే కేంద్ర రాష్ట్రాల్లో విపరీతమైన అవినీతి పెరిగింది. లంచగొండి తనం వేళ్లూనుకుపోయింది. ఏపనికీ లంచం లేనిదే ఫైలు కదలడం లేదు. రాజకీయ నేతలు విలాసాలకు అలవాటు పడ్డారు. అందుకే ప్రజలు పాలకులపై ప్రజలు విశ్వాసం కోల్పోతు న్నారు. ఆయా వ్యవస్థలపై ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకుంటోంది.అధికారం లక్ష్యంగా సంక్షేమం పేరిట హద్దుమీరి ప్రజా ధనాన్ని పంచి పెట్టడంపై పన్ను చెల్లింపుదారులు ఆగ్రహంగా ఉన్నారు. ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజలను సోమరులుగా మార్చే పథకాలను ప్రవేశపెట్టే అధికారం రాజకీయ నాయకులకు లేదు. ప్రజాధనానికి కాపలా ఉండి కేర్‌టేకర్‌గా పనిచేయాల్సిన వారు విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు. సామాన్యులకు న్యాయం ఎండమావిగా మారుతోంది. అధికార దుర్విని యోగం హద్దుమీరుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత అటు పాలకులు, ఇటు రాజ్యాంగ సంస్థల అధిపతులపై ఉంది. న్యాయాధికారులు, న్యాయమూర్తులు ఈ వాస్తవాన్ని గుర్తించి బాధితులకు సత్వర న్యాయం అందిస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతంది. అలాగే రాజకీయా నాయకులు తమ అతిని వదులుకుని ప్రజలకోసం, దేశం కోసం పనిచేయడం అలవాటు చేసుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం తప్పదు.

# వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం కీలక ఆదేశాలు

- పలు సవరణల్లో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు
- చట్టసవరణను నిలిపివేయాలన్న పిటిషన్లపై విచారణ



**న్యూఢిల్లీ,సెప్టెంబరు15:** వక్ఫ్ సవరణచట్టం–2025 లో కీలక ప్రొవిజన్‌ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్లపాటు– ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న దానిని నిలిపివేసింది. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు– నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసేవరకు ఇది అమల్లో ఉండదని చెప్పింది. అదే సమయంలో వక్ఫ్(సవరణ)చట్టం–2025పై మొత్తంగా స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కొన్ని సెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని కోర్టు పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్‌లో అత్యధికంగా ముగ్గురు లేదా నలుగురు ముస్లిమేతర సభ్యులు ఉండాలని చెప్పింది. ఇక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ముస్లిమే ఉండటం మంచిదని పేర్కొంది. ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం–2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. ముస్లింల ఆస్తిని మెల్లగా లాగేసుకొనేందుకే అని వీటిల్లో ఆరోపించాయి. ఇక కేంద్రం మాత్రం పబ్లిక్, ప్రైవేటు– ఆక్రణలకు గురికాకుండా రక్షించడానికి అని వాదించింది. వాస్తవానికి ఈ కేసు ఏప్రిల్‌లో పార్లమెంట్ ఈ బిల్లును క్లియర్ చేసిన గంటల్లోనే సుప్రీంకోర్టుకు చేరింది. ముఖ్యంగా కోర్టులతో వక్ఫ్ ఆస్తిగా గుర్తించినవి, వ్యక్తులు, డీడ్ల ఆధారంగా వక్ఫ్ అయిన ఆస్తుల డీనోటిఫై అధికారాలను దీనిలో ప్రశ్నించారు.

# చట్టబద్ధత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం

### కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం హెచ్చరిక

### బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు15:** అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ ప్రక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

# చిత్ర నిర్మాణ అనుమతులు ఇక మరింత సులవు

### సింగిల్ విండో ద్వారా అనుమతుకు వెబ్‌సైట్

### చిత్రప్రముఖులతో దిల్‌రాజ్ సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబర్ 15:** తెలంగాణా రాష్ట్రంలో సినిమాల చిత్రీకరణ, సినిమాల చిత్రీకరణల కు కావాల్సిన పలు అనుమతులు, సినిమా థియేటర్ ల నిర్వహణకు పొందాల్సిన అనుమతులు, సినీ రంగాభివృద్ధికి కావాల్సిన అనుమతులన్నీ ఒకే విండో ద్వారా పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ రూపొందిస్తోంది. ఈ సులభతర అనుమతులపై రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్ సైట్ పై సోమవారం సంబంధిత శాఖలు, ఫిలిం ఇండస్ట్రీ ప్రతినిధులతో ప్రత్యేక వర్క్–షాప్ జరిగింది. బేగంపేట్ టూరిజం ప్లాజా లో జరిగిన ఈ వర్క్ షాప్ కు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, తెలంగాణ ఎఫ్.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్ ప్రియాంక, టూరిజం కార్పొరేషన్ ఎం.డీ వల్లూరు క్రాంతిలతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాష్ట్ర చలన చిత్ర పరిశ్రమ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్.డీ.సి చైర్మన్ దిల్ రాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చేయూతనిస్తున్నారని, ఈ సదావకాశాన్ని సినీ పరిశ్రమ పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సినీ నిర్మాతలు కేవలం స్క్రిప్ట్ తో వస్తే వారి సినిమా నిర్మాణానికి కావాల్సిన షూటింగ్ లొకేషన్లు, వారికి వివిధ శాఖలనుండి కావాల్సిన అనుమతులు, సినీ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విభాగాలు, టెక్నీషియన్లు, హైదరాబాద్ తోపాటు– రాష్ట్రంలోని వివిధ నగరాల్లో అందుబాటులో ఉన్న హోటళ్లతో పాటు– సంపూర్ణ సమాచారంతో ఈ వెబ్ సైట్ రూపొందిస్తున్నామన్నారు. ఒక విధంగా చెప్పాలంటే, ఈవిధమైన సౌలభ్యం మొట్టమొదటిసారిగా తెలంగాణాలో మాత్రమే రూపొందిస్తున్నామని దిల్ రాజు అన్నారు. దీనితోపాటు–, సినిమా థియేటర్ల నిర్వహణకు కావాల్సిన బీఫామ్ జారీ విధానాన్ని కూడా ఆన్ లైన్ ద్వారా పొందే సులభతరం విధానాన్ని ప్రవేశపెడుతున్నామని పేర్కొన్నారు. సినిమా థియేటర్ల నిర్వహణకు ఇప్పటివరకు నగరాల్లో అయితే సంబంధిత పోలీసు కమిషనర్లు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో అయితే ఆయా జిల్లాల అడిషనల్ కలెక్టర్లు జారీ చేసేవారని, ఇకనుండి ఈ అనుమతులన్నింటినీ ఆన్ లైన్ విధానం ద్వారా జారీచేయడానికి రాష్ట్ర ప్రభుత్వ హోమ్ శాఖ తో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ వెబ్–సైట్ రూపకల్పనకు సంబంధించి తగు సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా చిత్ర పరిశ్ర ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులను ఆయన కోరారు. ఈ వెబ్ సైట్ ను పూర్తి స్థాయిలో రూపొందించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డిలతో ప్రారంభిస్తామని తెలియచేసారు.

# కళాశాలల యాజమాన్యలతో చర్చలు సఫలం

### నేటినుంచి యధావిధిగా కాలేజీల ప్రారంభం

### దీపావళి లోగా 1200 కోట్ల బకాయిల విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 15:** తెలంగాణలోని వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు సఫలమయ్యాయి. దీపావళిలోగా రూ.1200 కోట్ల బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఫీజురియింబర్స్‌మెంట్ అంశంపై మంత్రులు భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు ముగిశాయి. ఫీజురియింబర్స్‌మెంట్ అంశంపై మంత్రులు భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు ముగిశాయి. చర్చలు సఫలం కావడంతో తరగతుల బంద్‌ను ఉపసంహరించుకున్నట్లు వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. దీంతో మంగళవారం నుంచి తరగతులు యథాతథంగా కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా డిప్యూటీ– సీఎం మల్లు భట్టివిక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే టోకెన్లు ఇచ్చిన రూ.600 కోట్ల నిధులు ఈ వారంలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చాం. ఫీజు రియింబర్స్‌మెంట్ రేషనలైజేషన్ కోసం ఒక కమిటీ– వేయాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తి మేరకు కళాశాలల బంద్‌ను విరమించుకున్నట్లు– యాజమాన్యాలు చెప్పాయి. బంద్ విరమణకు ముందుకొచ్చిన యాజమాన్యాలకు ధన్యవాదాలని తెలిపారు.

# పేద ప్రజలకు అండగా నిలబడ్డాం

### వారి సంక్షేమమే మా ధ్యేయం:మోడీ



**పాట్నా,సెప్టెంబర్ 15 :** పేద ప్రజలను ఆదుకోవడమే తన ధ్యేయమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు నాలుగు కోట్ల పక్కా గృహాల పంపిణీ చేపట్టామని, మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నట్లు– వెల్లడించారు. బిహార్‌లోని పూర్ణియాలో దాదాపు రూ.36 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసిన అనంతరం ప్రసంగించారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల హయాంలో రాష్ట్రంలో దుష్పరిపాలన సాగిందంటూ మండిపడ్డారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారన్నారు. బిహార్ లో ప్రతిపక్షాలు చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నాయి. కానీ, మా సర్కారు వారిని తరిమేస్తుంది. ఆర్జేడీ, కాంగ్రెస్ ల పాలనాపరమైన వైఫల్యాల కారణంగా రాష్ట్రం చాలా నష్టపోయింది. రాష్ట్రాభివృద్ధిని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆ పార్టీల నేతలు కేవలం తమ కుటుంబాలను పట్టించుకుంటారు. నేను మాత్రం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా విశ్వాస్'ను నమ్ముతానని మోదీ పేర్కొన్నారు. అంతకుముందు పూర్ణియా విమానాశ్రయంలో తాత్కాలిక టెర్మినల్ భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం నీతీశ్ కుమార్, పౌరవిమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌లతో గతంలో పొత్తులు కుదుర్చుకోవడంపై చింతిస్తున్నట్లు– సీఎం నీతీశ్ కుమార్ పేర్కొన్నారు. అధికారాన్ని పంచుకున్నప్పుడల్లా ఆ పార్టీలు దుర్మార్గాలకు పాల్పడ్డాయని ఆరోపించారు. తాను ఎన్డీయేలోనే ఉంటానని సభా వేదికగా ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు. బిహార్‌లో తొలిసారి 2005లో జేడీయూ– భాజపా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేసింది. సొంత పార్టీ నేతల బలవంతంతో ఒకటి రెండుసార్లు వేరే కూటముల్లో చేరాను. కానీ, అదంతా గతం. ఆ పార్టీలతో ఎప్పుడూ సౌకర్యంగా లేను. అధికారాన్ని పంచుకున్నప్పుడల్లా దుర్మార్గంగా వ్యవహరించాయి. ఇప్పుడు తిరిగి వచ్చాను. ఇకపై ఎక్కడికీ వెళ్లనని వ్యాఖ్యానించారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 16 సెప్టెంబర్ 2025 కరీంనగర్ 5

# ఈ విజయం భారత్ సైన్యానికి అంకితం

## టీమిండియా కెప్టెన్ సూర్య కుమార్ ప్రకటన



దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ 2025 మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని సాధించింది. ఈ విజయం పై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సంతృప్తిని వ్యక్తం చేశాడు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో బాధితులు, కుటుంబాలకు ఆయన నివాళులర్పించారు. భారత సాయుధ దళాలకు సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్‌పై సాధించిన విజయాన్ని భారత్ ఆర్మీ ధైర్యసాహసాలకు అంకితం చేశారు. జట్టు ప్రదర్శన వారికి గర్వకారణంగా ఉంటుందని ఆకాంక్షించారు. "ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. సరైన సందర్భం, సమయాన్ని వెచ్చించి, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు మేము అండగా నిలుస్తాము."మేము మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించిన మా సాయుధ దళాలన్నింటికీ ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాము. "వారు మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటారని ఆశిస్తున్నాను. వారి ఆనందం కోసం మాకు అవకాశం దొరికినప్పుడల్లా మైదానంలో అలరిస్తూనే ఉంటాం" అని భారత కెప్టెన్ సూర్యకుమార్ కామెంట్స్ చేశాడు.సూర్యకుమార్ విజయాన్ని ప్రతిబింబిస్తూ, ఈ గెలుపు దేశానికి " సంపూర్ణమైన రిటర్న్ గిఫ్ట్"గా అభివర్ణించాడు.పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించిన భారత కెప్టెన్ జట్టును అద్భుతంగా నడిపించాడు. సూర్యకుమార్ 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, ఏడు వికెట్లు చేతిలో ఉండగా కేవలం 15.5 ఓవర్లలో 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్‌లో స్ఫూర్తిని నింపాడు. ప్రత్యర్థి ఎవరనేది సంబంధం లేకుండా, జట్టు కోసం ప్రతి మ్యాచ్‌ను గెలిచేలా సిద్ధంగా ఉండటం, ఫోకస్డ్‌గా స్థిరంగా ఉండటమే తమ ప్రాముఖ్యత అని భారత కెప్టెన్ నొక్కి చెప్పాడు.స్పిన్నర్ల పాత్రను హైలైట్ చేస్తూ, మిడిల్ ఓవర్లలో వారి చేసే పని ఆటకు టోన్‌ను మార్చేస్తుందని అన్నాడు. కుల్దీప్ యాదవ్ గేమ్ ప్లాన్‌కు కట్టుబడి ఉండటం వల్లే అద్భుతం చేయగలిగాడని ప్రశంసించాడు. భారత స్పిన్ త్రయం - కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి అద్భుతమైన స్పెల్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను ఛేదించారు. వారిని 20 ఓవర్లలో 127/9కి పరిమిత చేశారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ శర్మ భారత్‌కు మంచి ఆరంభాన్ని అందించాడు.బౌండరీలు, సిక్సరలుతో విరుచుకుపడ్డాడు. ఓ దశలో టాప్-ఆర్డర్ వికెట్లు పడిపోయిన తర్వాత కూడా, సూర్యకుమార్ యాదవ్ తిలక్ వర్మ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌ను సులభంగా విజయం దిశగా నడిపించారు. ఈ విజయం మైదానంలో విజయం కంటే ఎక్కువ. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చిన ఈ విజయం మెన్ ఇన్ బ్లూకు మరింత స్పెషల్ గా చెప్పవచ్చు. భారత్‌పై భారీ స్కోరు నమోదు చేయాలనే టార్గెట్‌తో పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ వారి టాప్ ఆర్డర్ తడబడింది, మొదటి రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు పడిపోయాయి. భారత్ బౌలింగ్ యూనిట్ మరోసారి ఆధిపత్యం చెలాయించింది. వికెట్లు తీస్తూ, డాట్ బాల్స్ వేస్తూ పాకిస్తాన్‌ను ఎక్కువ టైం సైలెంట్‌గానే ఉంచింది. స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఎక్కువ పరుగులు ఇవ్వకుండా క్రమం తప్పకుండా వికెట్లు తీసుకున్నారు. సైమ్ అయూబ్ చేతిలో మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ భారత్ తన లక్ష్యాన్ని ఈజీగానే ఛేదించింది. తొలి బంతి నుంచే పాకిస్తాన్ బౌలర్లపై భారత్ బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శించారు. మొత్తానికి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో పాకిస్తాన్‌పై భారత్ పై చేయిసాధించింది.

## సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు



భారత ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికయ్యారు. ఈ రేసులో న్యూజిలాండ్, వెస్టిండీస్ ఆటగాళ్ల నుండి ఆయనకు గట్టి పోటీ ఎదురైంది. కానీ, చివరికి సిరాజ్ విజయం సాధించారు. ఆగస్టు 2025 నెలకిగాను ఆయనకు ఈ అవార్డు లభించింది. సిరాజ్‌తో పాటు ఈ రేసులో మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్ కూడా నామినేట్ అయ్యారు. కానీ, భారత పేసర్ వారిద్దరిపై పైచేయి సాధించారు. ఇంగ్లాండ్ పర్యటనలో టెస్ట్ సిరీస్‌ను డ్రా చేయడంలో మొహమ్మద్ సిరాజ్ పాత్ర చాలా కీలకంగా ఉంది. 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమంగా ముగిసింది. అందులో మొహమ్మద్ సిరాజ్ బంతితో అత్యంత విజయవంతమైన ఆటగాడిగా నిలిచారు. అతను 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో అత్యధికంగా 23 వికెట్లు తీశారు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో సిరాజ్ 2 సార్లు 5 వికెట్లు, 1 సారి 4 వికెట్లు తీసి అద్భుతం చేశారు. ఆయన 32.43 సగటుతో 23 వికెట్లు పడగొట్టారు.ఇంగ్లాండ్‌తో జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో సిరాజ్ అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు మాత్రమే కాదు. ఆయన అత్యధికంగా 1113 బంతులు కూడా వేశారు. సిరాజ్‌కు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డును గెలిపించడంలో ఆయన ఓవల్ టెస్ట్‌లో వేసిన స్పెల్ నిర్ణయాత్మక పాత్ర పోషించింది. ఆగస్టు నెలలో ఆయన ఆడిన ఏకైక టెస్ట్ అదే, దానివల్లే ఆయనకు ఈ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు లభించింది. కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్ ఓవల్ టెస్ట్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 21.11 సగటుతో మొత్తం 9 వికెట్లు తీసుకున్నారు. ఆయన అద్భుతమైన ప్రదర్శన టీమిండియా ఆ టెస్ట్‌ను గెలవడానికి, సిరీస్‌ను డ్రా చేయడానికి కూడా సహాయపడింది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో అన్ని టెస్టులు ఆడిన ఏకైక భారత పేసర్ మొహమ్మద్ సిరాజ్ మాత్రమే. ఆగస్టు 2025 కోసం ఐసీసీ మెన్స్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అయిన తర్వాత సిరాజ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకు చాలా ప్రత్యేకం అని అన్నారు. ఆండర్సన్-టెండూల్కర్ సిరీస్ చాలా జ్ఞాపకాలను మిగిల్చిందని, రెండు జట్ల మధ్య గట్టి పోటీ జరిగిందని చెప్పారు. సిరాజ్ ఇంకా మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకెంత ముఖ్యమో తన సపోర్ట్ స్టాఫ్, మిగతా ఆటగాళ్లకు కూడా అంతే ముఖ్యం అని చెప్పారు. ఇది తనపై వారు ఉంచిన నమ్మకానికి దక్కిన విజయం అని తెలిపారు. భారత జెర్సీలో తన లక్ష్యం ఎప్పుడూ తన అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే అని అన్నారు.

## టీమిండియాకు పాయింట్స్ టేబుల్‌లో భారీ నష్టం



ఆసియా కప్ 2025లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ భారత్, పాకిస్థాన్ మధ్య దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు అద్భుతంగా ఆడి పాకిస్థాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత జట్టు టోర్నమెంట్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో టీమిండియా దాదాపుగా సూపర్-4కు అర్హత సాధించింది. అయితే, ఈ అద్భుతమైన ప్రదర్శన తర్వాత కూడా టీమిండియాకు ఒక పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాయింట్స్ టేబుల్‌లో భారీ నష్టం ఎదుర్కొంది.గ్రూప్-ఎలో భారత్, పాకిస్థాన్, ఒమన్, యూఏఈ జట్లు ఉన్నాయి. టీమిండియా తమ మొదటి రెండు మ్యాచ్‌లలో గెలిచి 4 పాయింట్లు సాధించి టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. అయితే, నెట్ రన్ రేట్ విషయంలో మాత్రం టీమిండియాకు నష్టం జరిగింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ పవర్ ప్లేలోనే మ్యాచ్‌ను ముగించింది. దీనితో భారత్ నెట్ రన్ రేట్ 10.483కు చేరుకుంది. కానీ, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 128 పరుగుల లక్ష్యాన్ని 15.5 ఓవర్లలో ఛేదించడం వల్ల టీమిండియా నెట్ రన్ రేట్ ఇప్పుడు 4.793కి తగ్గింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌కు భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదటి ఓటమి ఎదురైంది. దీనితో అది గ్రూప్-ఎ పాయింట్స్ టేబుల్‌లో రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌ల తర్వాత ఆ జట్టుకు 2 పాయింట్లు ఉన్నాయి. కానీ, ఈ ఓటమి వారి నెట్ రన్ రేట్‌పై నేరుగా ప్రభావం చూపింది. పాకిస్థాన్ ఎన్ఆర్ఆర్ గతంలో 4.650 ఉండగా, ఇప్పుడు 1.649కి పడిపోయింది. ఒమన్, యూఏఈ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు.గ్రూప్-బిలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు అగ్రస్థానంలో ఉంది. అది ఒక మ్యాచ్ ఆడి, అందులో గెలిచి 2 పాయింట్లు సాధించింది. దాని నెట్ రన్ రేట్ 4.700 ఉంది. శ్రీలంక కూడా ఒక మ్యాచ్ గెలిచి 2 పాయింట్లు సాధించినప్పటికీ, దాని నెట్ రన్ రేట్ 2.595 ఉండటం వల్ల రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్, హాంకాంగ్ జట్లు తమ మొదటి మ్యాచ్‌లలో ఓడిపోయి ఇప్పటివరకు ఎలాంటి పాయింట్లు సాధించలేదు.గ్రూప్-ఎలో భారత్ వరుసగా రెండు విజయాలు సాధించి సూపర్-4కు చాలా దగ్గరగా చేరుకుంది. పాకిస్థాన్ కూడా ముందుకు వెళ్లాలంటే మిగిలిన మ్యాచ్‌లలో తప్పనిసరిగా గెలవాలి. గ్రూప్-బిలో ప్రస్తుతం ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక జట్లు బలమైన పోటీదారులుగా కనిపిస్తున్నాయి.

## ఐసీసీ మ్యాచ్ రిఫరీని టార్గెట్ చేసిన పీసీబీ



ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ తర్వాత చోటుచేసుకున్న నో-హ్యాండ్ షేక్ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీవ్రంగా స్పందించింది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను ఆసియా కప్ 2025 మ్యాచ్ రిఫరీల ప్యానెల్ నుండి తొలగించాలని డిమాండ్ చేసింది. దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్, పాక్‌ను ఓడించిన తర్వాత భారత ఆటగాళ్లు హ్యాండ్ షేక్ చేయకుండా వెళ్లిపోయారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబె విక్టరీ తర్వాత నేరుగా మైదానం నుంచి బయటకు వెళ్లిపోయారు.భారత జట్టుపై ఫిర్యాదు చేసిన పీసీబీ, ఇప్పుడు మ్యాచ్ రిఫరీపై కూడా చర్యలకు దిగింది. "ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్, స్పిరిట్ ఆఫ్ క్రికెట్‌కు సంబంధించిన ఎంసీసీ చట్టాలను ఉల్లంఘించారని ఆరోపిస్తూ మ్యాచ్ రిఫరీపై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. ఆసియా కప్ నుండి మ్యాచ్ రిఫరీని తక్షణమే తొలగించాలని పీసీబీ డిమాండ్ చేసింది" అని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ క్రిక్‌బజ్ ద్వారా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేయడానికి కారణం, టాస్ సందర్భంగా మ్యాచ్ రిఫరీ పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘాను భారత కెప్టెన్ సూర్యకుమార్‌తో షేక్ హ్యాండ్ చేయవద్దని కోరారని ఆరోపణలు రావడమే. ఈ ప్రవర్తనపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. "భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్ చేయకపోవడంపై జట్టు మేనేజర్ నవీద్ చీమా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని భావించారు. దీనికి నిరసనగా మేము మా కెప్టెన్‌ను మ్యాచ్ తర్వాత జరిగే కార్యక్రమానికి పంపించలేదు" అని పీటీఐ నివేదించిన పీసీబీ ప్రకటనలో పేర్కొంది. టాస్ సందర్భంగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత సూర్యకుమార్ అతనితో కరచాలనం చేయలేదు. పాకిస్థాన్ జట్టు షాహీన్ షా అఫ్రిది చివరిలో మెరుపులు మెరిపించిన తర్వాత కేవలం 127/9 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ ఏడు వికెట్లు, 25 బంతులు మిగిలి ఉండగానే 128 పరుగుల లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. సూర్య కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడి 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, చివరిలో సిక్స్ కొట్టాడు. దీని తర్వాత అతను, దూబే నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయారు. పాకిస్థాన్ జట్టుతో కరచాలనం చేయలేదు.

## దేశానికి ఎల్లప్పుడూ గర్వకారణంగా ఉండేలా జట్టు కృషి

### భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్



ఆసియా కప్ 2025లో భాగంగా ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ సమరం జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా పాకిస్థాన్ జట్టు చిత్తుగా ఓడించింది. భారత జట్టు 7 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని తన సొంతం చేసుకుంది. ఈ విజయంతో టీమిండియా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. టీమిండియా ఆటగాళ్ల ఆట తీరు పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. మ్యాచ్ అనంతరం ఓ కొత్త వివాదం మొదలైంది. భారత జట్టు విజయం సాధించిన వెంటనే బ్యాటర్లు సూర్యకుమార్ యాదవ్, శివం దూబే సహా ఏ ఇతర భారత ఆటగాడు కూడా పాకిస్థాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి ముందుకు రాలేదు. దీంతో పాకిస్థాన్ జట్టు మైదానాన్ని విడిచి వెళ్లిపోయింది. ఈ ఘటనపై భారత జట్టు కోచ్ గౌతమ్ గంభీర్ ఓ కీలక ప్రకటన చేశారు.గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. ఈ విజయం కేవలం ఒక మ్యాచ్‌లో గెలుపు మాత్రమే కాదని.. దీని వెనుక ఒక ప్రత్యేక కారణం ఉందని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పహల్గాం దాడిలో అమరులైన వారి కుటుంబాలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా.. భారత సాయుధ బలగాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌కు కృతజ్ఞతలు చెప్పాలనుకున్నామని పేర్కొన్నారు. దేశానికి ఎల్లప్పుడూ గర్వకారణంగా ఉండేలా జట్టు కృషి చేస్తుందని గౌతమ్ గంభీర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలతో భారత ఆటగాళ్లు క్రీడాస్ఫూర్తి కన్నా దేశభక్తికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని స్పష్టమైంది. ఈ విజయం భారత జట్టుకు సూపర్ 4లో స్థానాన్ని దాదాపుగా ఖాయం చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే పాకిస్థాన్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 127 పరుగులే చేయగలిగింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ అత్యుత్తమంగా రాణించి 4 ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన టీమిండియా కేవలం 15.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసి సునాయాసంగా గెలిచింది.

## పాకిస్థాన్ పనికి మాలిన జట్టు

### సునీల్ గవాస్కర్ విమర్శలు




భారత్ చేతిలో చిత్తయిన పాకిస్థాన్ జట్టుపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ విమర్శలు గుప్పించాడు. ప్రస్తుత పాకిస్థాన్ జట్టు పనికి మాలిన టీమ్ అని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన భారత్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్.. భారత బౌలర్ల ధాటికి 9 వికెట్లు కోల్పోయి 127 పరుగులే చేసింది. భారత స్పిన్నర్లను ఎదుర్కోలేకపోయిన పాక్ బ్యాటర్లు మొత్తం 63 డాట్ బాల్స్ ఆడారు. ఓ దశలో పాకిస్థాన్ 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేలా కనిపించింది. చివర్లో షాహీన్ షా అఫ్రిది దూకుడుగా గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 15.5 ఓవర్లలోనే ఛేదించింది.ఈ మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన గవాస్కర్.. పాకిస్థాన్ ఆట ఆ జట్టు స్థాయికి తగ్గట్లు లేదన్నాడు. 'అజయ్ జడేజా, వీరేంద్ర సెహ్వాగ్, ఇర్ఫాన్ పఠాన్ నాతో ఏకీభవిస్తారో లేదో తెలియదు. కానీ నేను 1960 నుంచి పాకిస్థాన్ జట్టును గమనిస్తున్నాను. హనీఫ్ మొహమ్మద్ వంటి గొప్ప ఆటగాడిగా చూడటానికి నేను చర్చ్‌గేట్ స్టేషన్ నుంచి వాంఖడే స్టేడియం వరకు పరుగెత్తిన జ్ఞాపకాలు నాకు ఉన్నాయి. అప్పటి నుంచి పాకిస్థాన్ క్రికెట్‌ను నేను నిశితంగా చూస్తున్నాను. కానీ ఈ రోజు మొదటి సారి ఇది పాకిస్థాన్ జట్టు కాదనిపించింది. ఇదో పనికిమాలిన జట్టులా అనిపించింది.'అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు. గవాస్కర్ వ్యాఖ్యలతో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీం అక్రమ్ ఏకీ భవించాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌ను రీడ్ చేయడంలో పాకిస్థాన్ యువ బ్యాటర్లు విఫలమయ్యారని చెప్పాడు. 63 బంతులు డాట్ చేశారని, అక్కడే మ్యాచ్ పోయిందని అభిప్రాయపడ్డాడు.

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# శరవేగంగా పెద్ది సినిమా షూటింగ్

## దసరాకు మ్యూజికల్ సాంగ్ విడుదలకు సన్నాహాలు

గేమ్ ఛేంజర్' సినిమాతో ఈ ఏడాది పెద్దగా ఆకట్టుకోలేని రామ్‌చరణ్ ఇప్పుడు తన నెక్ట్స్ సినిమాతో మళ్ళీ మాస్‌ను ఉ గ్రూతలూగించేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం చరణ్ 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇది ఒక విలేజ్ స్పోర్ట్స్ రివెంజ్ డ్రామాగా రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇక కర్ణాటకలోని మైసూరు ప్రాంతంలో వెయ్యి మందికి పైగా డ్యాన్సర్లతో షూట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో తెరకెక్కిన ఈ పాట సినిమాకే హైలైట్ కానుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే మార్చి 27న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయాలని టీమ్ ప్లాన్ చేసింది. కాగా, దసరా పండుగ సందర్భంగా 'పెద్ది' నుంచి ఓ మ్యూజికల్ సింగిల్ విడుదల చేయనున్నట్లు- సమాచారం. ఇప్పటికే రామ్‌చరణ్ ఆ పాటను విన్నట్టు-, అది అద్భుతంగా ఉందని మెచ్చుకున్నట్టు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ- జాన్వీ కపూర్ నటిస్తుండగా, సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ పనిచేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా రామ్‌చరణ్ క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. కొంతమంది అంతర్జాతీయ క్రికెటర్లు కూడా దానిని రీ-క్రియేట్ చేయడంతో, సినిమా పట్ల ఆసక్తి మరింత పెరిగింది. రామ్‌చరణ్ అభిమానులు 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ తరువాత ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు. సుకుమార్ శిష్యుడు డైరెక్ట్ చేస్తుండటం, కథలో విలేజ్ బ్యాక్‌డ్రాప్, క్రికెట్, రివెంజ్ అంశాలు ఉండటంతో పాటు-, ఏఆర్ రెహమాన్ సంగీతం మేజర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. దసరా సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి తన కొత్త సినిమా షూటింగ్ ప్రారంభించనున్నట్టు- సమాచారం. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం 'వాల్తేరు వీరయ్య' తరువాత వారి రెండో కాంబో కావడం విశేషం. దీంతో దసరాకి తండ్రి, కొడుకులిద్దరూ మెగా ఫ్యాన్స్‌కు డబుల్ ట్రీట్ ఇవ్వనున్నట్టు- గాసిప్ ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది.



# సపోర్ట్ లేకుంటే రాణించడం కష్టమే

## నటి ప్రియాంక చోప్రా మనోగతం

చిత్రసీమలో బ్యాక్ గ్రౌడం సపోర్టు లేకుండా రాణించడం కష్టమే అని నటి ప్రయియాంక చోప్రా అభిప్రాయ పడ్డారు. 2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకున్న అనంతరం నటి ప్రియాంక చోప్రా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను సొంత నిర్మాణ సంస్థను ప్రారంభించడానికి గల కారణాన్ని వెల్లడించారు. తరతరాలుగా ఇండస్ట్రీల్రో కొనసాగుతున్న వారు స్టార్‌లుగా ఉన్నారు. అలాంటప్పుడు బయట నుంచి వచ్చినవారు పరిశ్రమలో కొనసాగడం అంత సులభం కాదు. కానీ, నేను ఎంతో కష్టపడి ఆఫర్లు అందుకొని సక్సెస్ అయ్యాను. ఏదైనా పట్టుదలతో ప్రయత్నిచడం నా అలవాటు. నేను ఇబ్బందిపడినట్లు- ఎవరూ పడకూడదనే ఉద్దేశంతో.. సినీ నేపథ్యం లేకుండా కొత్తగా ఇండస్ట్రీక్రి వచ్చేవారిని ప్రోత్సహించడానికే నిర్మాణసంస్థను స్థాపించానని ప్రియాంక తెలిపారు. 2015లో తాను పర్పుల్ పెబుల్ పిక్చర్స్‌ను స్థాపించడానికి బాలీవుడ్ పరిస్థితులే కారణమన్నారు. 2000 సంవత్సరం మిస్ వరల్డ్ కిరీటం గెలుచుకున్న తర్వాత ఇండస్ట్రీల్రో ఆఫర్లు వచ్చాయి. హిందీ, తమిళ సినిమాల్లో నటించడం మొదలుపెట్టా. ఆ తర్వాత రెండేళ్లకు బాలీవుడ్ పరిస్థితులు అర్థమయ్యాయి. సినీనేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చినవారిని ఎంత చులకనగా చూస్తారో తెలుసుకొన్నాను. ప్రియాంక నిర్మాణసంస్థలో 2016లో సంతోశ్ మిశ్రా దర్శకత్వంలో వచ్చిన భోజ్‌పురి మొదటి సినిమాగా విడుదలైంది. ఆ తర్వాత ఆమె నటించిన పలు చిత్రాలు విడుదలై విజయాన్ని అందుకున్నాయి. ఇక ప్రియాంక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఇది రూపొందుతోంది.

# నంవబర్ 7న జటాధర విడుదల

## సోషల్ మీడియా ద్వారా ప్రకటన



సక్సెస్, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న యాక్టర్లలో ఒకడు సుధీర్ బాబు. ఈ టాలెంటె-డ్ యాక్టర్ ఈ సారి రూటు మార్చి సరికొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. సుధీర్ బాబు నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ తెలుగు, హిందీ బైలింగ్యువల్ సినిమాగా వస్తోంది. కాగా మేకర్స్ ఎన్నో రోజులుగా విడుదలపై నెలకొన్న డైలామాకు తెరదించారు. ఈ మూవీని నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ కూడా త్వరలో మొదలు కానున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టు-కున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉ గ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్‌ను మేకర్స్ ఇప్పటికే విడుదల చేయగా.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషిస్తోంది. సుధీర్ బాబు నటించిన హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయని తెలిసిందే. దీంతో తన ఆశలన్నీ జటాధర సినిమాపైనే పెట్టు-కున్నాడు. మరి ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ సుధీర్‌బాబుకు ఎంతలా కలిసొస్తుందో చూడాలి.

# దుల్కర్ మూవీలో పూజాహెగ్డే

మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ ఇటీవలే కొత్త తెలుగు సినిమాను ప్రకటించాడని తెలిసిందే. దక్యూ41 వర్కింగ్ -టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమాను టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ ఎస్ఎల్‌వీ సినిమాస్ తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో పొడుగుకాళ్ల సుందరి పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇటీవలే ప్రకటించారు. కాగా మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. మరో స్టార్ రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. రమ్యకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ విషయాన్ని ప్రకటించారు. బాహుబలి ఫ్రాంచైజీలో శివగామి లాంటి పవర్ ఫుల్ రోల్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది రమ్యకృష్ణ. ఇంతకీ రమ్యకృష్ణ ఈ ప్రాజెక్టులో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. ఈ మూవీతో రవి నేలకుడిటి డైరెక్టర్‌గా పరిచయమవుతున్నాడు. ప్రస్తుతం ఉ41 షూటింగ్ దశలో ఉంది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్ ఇటీ-వలే విడుదలైన లోక చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది. కాగా ఈ బ్యానర్‌లో ప్రస్తుతం నాని నటిస్తోన్న ది ప్యారడైస్ కూడా ఉంది.



# సంస్కారం లేని వార్తలు ప్రచారం

## జగపతి బాబు టాక్‌షోలో నటి మీనా ఆవేదన

చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీల్రోకి వచ్చిన మీనా అగ్ర కథానాయకుల సరసన నటించి స్టార్‌గా ఎదిగారు. తాజాగా జగపతిబాబుతో ఆమె 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి అతిథిగా హాజరై తన కెరీర్, పర్సనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. స్టార్ హీరోలతో నటించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కృష్ణ, రజనీకాంత్ ఇద్దరికీ తాను కూతురుగా, హీరోయిన్‌గా నటించినట్లు- చెప్పారు. నటుడు జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ టాక్ షో 'జీ 5' లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇక తాను భర్తను కోల్పోయినప్పుడు సోషల్ మీడియాలో తనపై వచ్చిన న్యూస్‌పై మీనా అసహనం వ్యక్తంచేశారు. నా భర్త చనిపోయిన వారం తర్వాత నేను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు- రాశారు. వాళ్లకు కుటుంబాలు ఉండవా.. ఇలా రాస్తున్నారు. అని చాలా బాధపడ్డాను. ఆ తర్వాత ఎవరు విడాకులు తీసుకొన్నా నాతో పెళ్లి అని రాసేవారు. అలాంటి వార్తల వల్ల నాకు అసహ్యం వేసేదని తెలిపారు. 1986లో చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీల్రోకి వచ్చిన మీనా తమిళంతో పాటు- తెలుగులోనూ అగ్ర హీరోల సరసన నటించారు. రజనీకాంత్, చిరంజీవి, వెంకటేశ్, నాగార్జున, బాలకృష్ణ అందరితోనూ హిట్ సినిమాల్లో అలరించారు. కెరీర్‌లో మంచి అవకాశాలు వస్తున్నప్పుడే 2009లో విద్యాసాగర్‌ను వివాహం చేసుకున్నారు. ఆయన 2022లో అనారోగ్యం కారణంగా తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం మీనా 'మూకుతి అమ్మన్ 2'లో నటిస్తున్నారు. చాలామంది నిర్మాతలు ఫ్లాప్‌లలో ఉన్నామని తక్కువ అమౌంట్‌తో సినిమా చేస్తున్నామని నన్ను సంప్రదించేవారు. నేను సరేనని అంగీకరించేదాన్ని. ఆ చిత్రాలు సూపర్‌హిట్ అయ్యేవి. తర్వాత నన్ను మర్చిపోయేవారు. ఎప్పుడూ ఇలానే జరిగేది. కెరీర్‌లో వరుస అవకాశాలు వస్తున్నప్పుడే పెళ్లి చేసుకున్నాను. ఆ తర్వాత పాప పుట్టిన రెండేళ్లకు మలయాళం సినిమా దృశ్యం కోసం నన్ను సంప్రదించారు. పాపను వదిలి వెళ్లలేక తిరస్క రించాను. వాళ్లు రిక్వెస్ట్ చేశారు. కథ రాసేటప్పుడు నన్ను దృష్టిలోపెట్టుకున్నట్లు- తెలిపారు. వేరే వారితో సినిమా చేయలేమన్నారు. దీంతో అంగీకరించాను. జగపతిబాబు నాకు ఎప్పుడూ పోటీనే.. మీ పక్కన నేను వస్తుంటే నన్ను ఎవరూ చూసేవారు కాదు. అందరూ మిమ్మల్నే చూసేవారు' అంటూ మీనా సరదా సంగతులు పంచుకున్నారు. దివంగత నటి సౌందర్యతో తన అనుబంధాన్ని పంచుకొని మీనా ఎమోషనల్ అయ్యారు. ఆరోజు ఎన్నికల ప్రచారానికి సౌందర్యతో పాటు- తాను వెళ్లాల్సిఉ ఄదని కాకపోతే షూటింగ్ కారణంగా కుదరక వెళ్లలేదన్నారు.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
16 సెప్టెంబర్2025


# భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి




- చీకటి జీవోలతో ఉద్యమాలను ఆపలేరు
- రాష్ట్ర కార్యదర్శి డక్క కుమార్

**నేటి సాక్షి:ఆత్మకూరు సెప్టెంబర్ 15 :** ఈరోజు ఆత్మకూరు కేంద్రంలో విద్యార్థుల సమావేశం నిర్వహించి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి డక్క కుమార్ ఆధ్వర్యంలో శ్రీశైల నియోజకవర్గ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతూ పోరాడు సాధించు అనే నినాదంతో విద్యార్థి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాడాలని వారన్నారు . భగత్ సింగ్ చేగువేరా చంద్రశేఖర్ ఆజాద్ ఎంతో మంది విప్లవ కారులను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ విద్య వైద్యం కోసం పోరాడాలని అదేవిధంగా విద్యారంగ పరిరక్షణకు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.మరియు డిగ్రీ అడ్మిషన్లు పూర్తిగా ఆఫ్లైన్లోనే నిర్వహించాలని , ఆన్లైన్ ద్వారా సర్టిఫికెట్స్ సరైన క్రమంలో మరియు వెబ్సైట్ ఒక ఇబ్బందుల ద్వారా డిగ్రీ అడ్మిషన్లు విద్యార్థికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి అని వారన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పీపీపీ పేరుతో మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణనను ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యంగా ఇవ్వగలం పాదయాత్రలో ఇచ్చినటువంటి నారా లోకేష్ గారు ఇచ్చిన ఉచిత బస్సు పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. మరియు జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని వారన్నారు. ఏ ఐ ఫ్ డి స్,విద్యార్థి సమస్యల కోసం నిరంతరంగా పోరాడుతుందన్నారు. విద్యార్థి వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర విద్యా విధానాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం దాన్ని అమలు పరుస్తూ నేడు కూటమి ప్రభుత్వం కూడా దాన్ని నిరాటంకంగా కొనసాగిస్తుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పాఠ్యపుస్తకాలలో చరిత్ర మీద దాడి చేస్తూ చరిత్రను వక్రీకరిస్తోందన్నారు.భారత స్వతంత్ర పోరాటంలో 23 ఏళ్లకే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ ఆశయాలకు AIFDS కార్యకర్తలు నాయకులు వారసులమన్నారు. ఈ భగత్ సింగ్ ఆశయం అంతరాలు లేని సమ సమాజ నిర్మాణంలో నిరంతరం కృషి చేస్తామన్నారు. అనంతరం శ్రీశైలం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది .అధ్యక్ష కార్యదర్శులుగా సునీల్ , చరణ్ నాయక్ లను ఉపాధ్యక్షుడుగా , సహాయ కార్యదర్శులుగా నవీన్, సుమంత్, రాజు, విక్రమ్ వసంత్ మరియు 5 మంది కమిటీ సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది.

# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి




నారాయణపేట జిల్లా కలెక్టర్ కు తపస్ వినతి.

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 15 :** 2010 సంవత్సరానికి ముందు ఉద్యోగంలో ప్రవేశించిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తపస్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధానమంత్రికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. కొద్ది రోజులుగా ఉపాధ్యాయ లోకాన్ని ఆలోచింప చేస్తున్న అంశము టెట్ పరీక్ష పై దేశ అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు దాని ప్రకారం తీర్పు ఇచ్చిన నాటికి 5 సంవత్సరం ల కన్నా ఎక్కువ సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు తమ క్యాడర్ లో అవసరమైన టెట్ పరీక్ష క్వాలిఫై అయి ఉండాలి. కాని 2010 సంవత్సరం నకు ముందుగా వృత్తి లో ప్రవేశించిన వారికి ఎన్సిటిఈ సంబంధిత పరీక్ష కు మినహాయింపు ఇచ్చింది. కనుక ఎన్సిటిఈ మార్గదర్శకాల కు అనుగుణంగా అర్హులైన ఉపాధ్యాయుల కు టెట్ పరీక్ష నుండి ఉపశమనం కలిగేలా అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు పై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మేలు చేయాలని ఈ రోజు అనగా 15.09.2025 న రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని జిల్లా కలెక్టర్ ల ద్వారా అఖిల భారత రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ్ అనుబంధ సంఘాలు

తెలంగాణ నుండి తపస్ ప్రధానమంత్రి గారికి వె-ంమోరాండం ఇవ్వడం జరిగిందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి నరసింహ తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి103 ఫిర్యాదులు
- ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి.
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**నేటి సాక్షి వికారాబాద్ :**వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ



శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పలు ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు అందగా, వాటిని సంబంధిత అధికారుల ద్వారా వెంటనే పరిష్కరించేలా సూచనలు జారీ చేశారు.

## ఫిర్యాదులపై సమగ్ర విచారణ

కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కేంద్రం మాత్రమే కాకుండా, దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు వచ్చి తమ సమస్యలను విన్నవిస్తారని తెలిపారు. అందువల్ల అధికారులు సానుకూల దృక్పథంతో స్పందించి, అర్జీలపై సమగ్ర విచారణ జరిపి, పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్, మెట్ పల్లి ఆర్డీఓ మధుసూదన్, జగిత్యాల ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డోన్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ నిధులు

## రూ. 6 లక్షలు మంజూరు



**నేటి సాక్షి:నంద్యాల డోన్ సెప్టెంబర్ 15 :** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం, డోన్ పట్టణంలోని 7 వ వార్డులో ఉన్న సి హెచ్ సి భవనం తక్షణ మ-రమ్మత్తుల కోసం ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ. 6 లక్షలు మంజూరు చేస్తున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సోమవారం తెలిపారు. ఈ మేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అవసరమైన పరిపాలన అనుమతులు కూడా ఇవ్వడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఎంపీ ల్యాండ్స్, 2024-25. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎంపీ., 18వ L.S, నంద్యాల పార్లమెంటరీ నియోజకవర్గం- 2024-25 సంవత్సరానికి పరిపాలనా అనుమతి ప్రకారం ప్రతిపాదించబడిన పనుల జాబితా-ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, సంబందిత ఇంజనీర్లు సకాలంలో పనులు పూర్తి చేయాలని, పనులు నాణ్యతగా చేయాలని ఎంపీ కోరారు.

# నత్త నడకన కొనసాగుతున్న హెల్త్ సబ్ సెంటర్

## పట్టించుకోని అధికారులు.....



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 15 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో హెల్త్ సబ్ సెంటర్ నత్త నడకన కొనసాగుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని మరికల్ పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. కొత్త గ్రామపంచాయతీ సమీపంలో చేపట్టిన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ముందుకు సాగడం లేదని పలు ప్రజాసంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరికల్ మండల కేంద్రంలో పెండింగ్ లో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు ప్రజా సంఘాల నాయకులు నారాయణపేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# చురుగ్గా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

## పరిశీలించిన మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి.



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 15:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడం జరిగిందని మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు సోమవారం మరికల్ మండల కేంద్రంలో పళ్ళు వాళ్లలో ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం 107 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మరికల్ మండల కేంద్రంలో ప్రస్తుతం 36 బేస్మెంట్ లెవెల్ లో నిర్మాణంలో కొనసాగుతున్నాయన్నారు. రెండు లెంటల్ లెవెల్ కొనసాగుతున్నారు అన్నారు. బేస్మెంట్ అయ్యాయని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు లబ్ధిదారులు సహకరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు లబ్ధిదారులకు సకాలంలో అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# సేవా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మరికల్ మండల సేవా పక్షం కన్వీనర్ గొల్ల రాజేష్ యాదవ్.



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 15 :** ఈనెల 17న, మన దేశ ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్బంగా, సేవా పక్షం - 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సేవ పక్షం మండల కన్వీనర్ గొల్ల రాజేష్ యాదవ్ తెలిపారు. సోమవారం మరికల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ మండల కార్యశాల ఆధ్వర్యం లో ఈనెల సెప్టెంబర్ 17 నుండి, అక్టోబర్ 02 వరకు, చేయాల్సిన సేవా కార్యక్రమాలు, 75 యూనిట్లకు తగ్గకుండా, రక్తదాన శిబిరాలు, నిర్వహించాలి, ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ అంశాలపై, చిత్రలేఖనం, మరియు శక్తికేంద్రం, మండల కేంద్రాలలో, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించుకోవాలి, అదే విదంగా, బూతు, మండల స్థాయిలో మొక్కలు నాటడం, మహాత్మా గాంధీజీకి నివాళులు, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రాలకు పుష్పాంజలి, జిల్లా స్థాయిలో దివ్యాంగులకు సన్మానం, దిన్ దయాల్ గారికి నివాళులు అర్పించి, మేధావులతో సమావేశం, దివ్యాంగులకు సన్మానం, ఉపకార వేతనాలు పంపిణీ, కార్యక్రమాలు ఉంటాయని సేవా పక్షం మండల కన్వీనర్ రాజేష్ యాదవ్ తెలిపారు,

# యూరియా కోసం రోడ్డుపై రైతుల నిరసన



**నేటి సాక్షి నారాయణపేట, సెప్టెంబర్ 15 :** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో నీ ఆగ్రో గోమ్మోర్ సెంటర్ వద్ద వివిధ గ్రామాల రైతులు యూరియా కోసం 5 గంటల నుండి వేచి ఉండవలసిన పరిస్థితి దాపురించింది. రైతులకు యూరియా సక్రమంగా దొరక పోవడంతో రోడ్డుపై నిలిచి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూరియా కోసం మరికల్ మండలంలోని ఎలిగండ్ల, జిన్నారం, పసుపుల, పెద్ద చింతకుంట ఇబ్రహీంపట్నం, అప్పంపల్లి, మా ద్వారం పల్లె గడ్డ యూరియా కోసం నాన్న కష్టాలు పడుతున్న సక్రమంగా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నిరాహార దీక్షను విరమించుకున్న రైతులు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 15 :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా కాన్కుర్తి రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న రైతులు 46వ రోజు రిలే నిరాహార దీక్షను కుంభం శివకుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా విరమింప చేయడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం రైతులు మనస్ఫూర్తిగా ఒప్పుకుని రిలే నిరాహార దీక్షను విరమింపజేయడం జరిగింది. భూనిర్వాసతులు రైతులకు నష్టపరిహారం అందించేలా కృషిచేసిన జిల్లా మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ గారికి నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి గారికి అలాగే మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి గారికి అలాగే మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ప్రభుత్వం దృష్టికి అంగన్‌వాడీ సమస్యలు



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెలు, ధర్నాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం జగిత్యాల జిల్లా ధర్మపురిలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు ధర్నాకు దిగారు.

### సమస్యలు-డిమాండ్లపై ఆందోళన

కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వేతనాల పెంపు చేయాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రికి ఫోన్ ద్వారా తమ సమస్యలను వివరించినట్లు అంగన్‌వాడీ యూనియన్ నాయకులు తెలిపారు. మంత్రివర్యులు కూడా సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

### ప్రభుత్వం జోక్యం కావాలి

అంగన్‌వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవాలని, తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు హెచ్చరించారు.

# పాక్స్ సొసైటీల కొనసాగింపుపై కలెక్టర్‌కు వినతి

- రైతుల పక్షాన గళం వినిపించిన బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రైతుల కోసం పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకత్వం మరోసారి రైతు సమస్యలపై ధ్వనిచేసింది. 23 పాక్స్ PACS సొసైటీల బోర్డుల పదవీకాలం ముగిసిన తరుణంలో, కొత్త ఎన్నికలు జరిగే వరకు ప్రస్తుతం ఉన్న చైర్మన్‌లు, డైరెక్టర్లను కొనసాగించాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గళం వినిపించారు.

### రైతులకు పాక్స్ సొసైటీలు జీవనాడి

పాక్స్ సొసైటీలు లేకుండా గ్రామీణ రైతుల జీవనం కష్టమవుతుందని విద్యాసాగర్ రావు స్పష్టం చేశారు. సొసైటీల ద్వారానే రైతులకు రుణాలు అందుతాయని, విత్తనాలు-ఎరువులు సమకూరుతాయని, పంటల కొనుగోలు జరగుతుందని వివరించారు. కొత్త బోర్డులు ఏర్పడే వరకు పాత బోర్డులు లేకుండా పోతే రైతులు తీవ్ర ఇబ్బందుల్లో పడతారని ఆందోళన వ్యక్తం చేశారు.రైతుల శ్రేయస్సే మా ప్రథమ కర్తవ్యమన్నారు. పాక్స్ సొసైటీలు నిరంతరంగా పనిచేయడం ఆగిపోకూడదన్నారు. కొత్త ఎన్నికలు జరిగేంత వరకు ప్రస్తుత చైర్మన్‌లు, డైరెక్టర్లు కొనసాగితేనే రైతులు ఇబ్బందులు పడకుండా ఉంటారని విద్యాసాగర్ రావు కలెక్టర్ సత్యప్రసాద్ ని అభ్యర్థించారు. రైతు సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుండే నాయకత్వమే నిజమైన ప్రజానాయకత్వమని వ్యాఖ్యానించారు.

### నాయకుల ఏకగ్రీవ డిమాండ్

ఈ వినతిపత్రం సమర్పణలో మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మల్లాపూర్, చిట్టపూర్, సిర్పూర్, ఆత్మకూర్ సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు, కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా అందరూ ఒకే డిమాండ్‌ను ముందుంచి రైతుల పక్షాన తమ ఏకతను చాటారు.

### రైతు సంక్షేమం బీఆర్ఎస్ ధ్యేయం

రైతులు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతోనే బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని విద్యాసాగర్ రావు స్పష్టం చేశారు.రైతు సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టిని మళ్లించడం, పాక్స్ సొసైటీలు నిరంతరంగా పని చేయడం కచ్చితమవ్వాలన్నారు. రైతు సంక్షేమం కోసం మేము ఎప్పుడూ నడిచి వస్తామని ఆయన తెలిపారు.

# పెట్రోల్ డబ్బాలతో గంగపుత్రుల నిరసన



**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం పెట్రోల్ డబ్బాలు చేతబట్టి.. మెట్ పల్లి మండలం కొండ్రికర్ల,కోనరావుపేట గగంపుత్రులు నిరసన వ్యక్తం చేశారు. 43 ఎకరాల చెరువుపై ఆధారపడి జీవనం తమ గ్రామాల్లో ఉన్న చెరువుల ద్వారా 43 ఎకరాల సాగు జరుగుతోందని, కానీ చెరువుకు సంబంధించి ముదిరాజులే ఆధిపత్యం వల్ల తమకు అన్యాయం జరుగుతోందని వారు వాపోయారు.

### 2023లో వాగ్దానాలు, అమలు లేవు

గత సంవత్సరం అధికారుల సమక్షంలో సమస్య పరిష్కారం చేస్తామని వాగ్దానం చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపించారు. తక్షణ చర్యలు కోరిన గంగపుత్రులు 2023లో సొసైటీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రీసర్వే చేసి 92 ఎకరాల సాగు ఉన్నట్టు తప్పుగా చూపించారని పేర్కొన్నారు.తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

# గ్రీవెన్స్ డేలో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే.. సోమవారం రోజున ప్రజలు హాజరై తమ సమస్యలను వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది బాధితులు అర్జీలను సమర్పించగా, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా ఒక్కొక్కరిని కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.

### బాధితులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ

అర్జీలను పరిశీలించిన ఎస్పీ సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు చేస్తూ, వెంటనే స్పందించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సమస్యపై సమగ్ర నివేదికలు సేకరించి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరగేలా చూడాలని అధికారులను దిశానిర్దేశం చేశారు.

### పెండింగ్ లేకుండా పరిష్కారం

గ్రీవెన్స్ డేలో వచ్చే ప్రతి ఫిర్యాదును సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా పోలీసులు కృషి చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. పెండింగ్‌లో ఏదీ ఉంచకుండా, బాధితులకు న్యాయం జరిగేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

### ఆన్‌లైన్ పర్యవేక్షణ

ఫిర్యాదుల ప్రాసెస్‌పై నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందని, ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి సమయానుసారం సమీక్షిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ విధానంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవుతోందని తెలిపారు. జిల్లా పోలీసు వ్యవస్థ ప్రజలకు చేరువ కావడమే కాకుండా, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం పట్ల అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
16 సెప్టెంబర్2025


# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు ఘన నివాళులు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా అమరులైన యోధుల స్ఫూర్తిని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి. నారాయణరెడ్డి కళాభవన్ ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది.

### అమరుల స్ఫూర్తితో పోరాట పిలుపు

ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రజల హక్కుల కోసం జరిగిన మహత్తరమైన యుద్ధమని గుర్తు చేశారు. అమరుల త్యాగ స్ఫూర్తితో నేటి తరాలు తమ హక్కుల సాధనకై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

### వీరులకు ఘన నివాళి

వారోత్సవాల భాగంగా ఈనెల 11 నుంచి 17 వరకు అమరులైన యోధులను స్మరించుకుంటున్నట్లు తెలిపారు.




మాజీ ఉమ్మడి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బద్దం ఎల్లారెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యుడు రావి నారాయణరెడ్డి, కవి-రచయిత ఎమ్మెల్సీ మద్దుమ్ మొయినుద్దీన్, నైజాం పాలనలో రజాకార్ల గుండాలకు తొలి బలైపోయిన దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి & హెల్పర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. సాయీశ్వరి, ప్రధాన కార్యదర్శి నందూరి కర్ణకుమారి, సుమలత, పద్మ, గంగమణి, హిమగిరి, లక్ష్మి, రాధా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి సమీర్, పుల్గం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అపోలో యూనివర్శిటీలో ఘనంగా ఇంజనీర్ల దినోత్సవం

- **దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అపారమైంది**
- **వీసీ డా. హెచ్. వినోద్ భట్**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 15 : భారతదేశ అభివృద్ధికి మూలస్థంభాలైన ఇంజినీర్ల కృషి, సేవలను గుర్తు చేసుకుంటూ జాతీయ ఇంజినీర్ల దినోత్సవంను ది అపోలో యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ క్లబ్, కోడింగ్ క్లబ్ ఆధ్వర్యంలో డా. ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో ఈ వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పొతరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు ముందుగా భారత రత్న సర్. ఎం. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ %-% “ఇంజనీర్ల దినోత్సవం కేవలం ఇంజనీర్లకే పరిమితం కాదు, ప్రతి భారతీయుడు గర్వంగా జరుపుకునే రోజు ఇది. విశ్వేశ్వరయ్య ప్రతిభ, క్రమశిక్షణ, దూరదృష్టి,



సమాజానికి చేసిన విశిష్ట సేవలు నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కేవలం 75 ఏళ్లలోనే భారత్ సాధించిన విశేష ప్రగతి వెనుక విశ్వేశ్వరయ్యతో పాటు టాటా, బిర్లా వంటి మహనీయుల దూరదృష్టి, కృషి ఎంతో ఉందని, వారు నిజమైన దేశ నిర్మాతలని కొనియాడారు. వరదల ముప్పు నుంచి ప్రజలను రక్షించడంలో విశ్వేశ్వరయ్య చేసిన ఇంజనీరింగ్ కృషి ఎనలేనిది. అందుకే ఈ మహనీయుడి స్ఫూర్తిని గౌరవిస్తూ భారత్‌తో పాటు శ్రీలంక, టాంజానియా దేశాలు కూడా ఈ రోజు ఇంజనీర్ల దినోత్సవాన్ని జరుపు కుంటున్నాయి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు ప్రొఫెసర్ కె. భాస్కర్‌రెడ్డి, డాక్టర్ రామయ్య ఇటుమల్ల, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీరామన్, డాక్టర్ హిమబిందు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎ. బి. మంజు, అన్వేషా పాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంబయ్య కండ్రిగ - కట్టమంచి రహదార్లకు భూమి పూజ



- **3.67 లక్షల వ్యయంతో బి.టీ రోడ్డు నిర్మాణం..**
- **పనులను ప్రారంభించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**
- **దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం**

హర్షం వ్యక్తం చేస్తున్న సాంబయ్య కండ్రిక ప్రజలు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)చిత్తూరు :** దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం లభించింది. చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని సాంబయ్య కండ్రిక- కట్టమంచి రహదారులను 3.67 లక్షల వ్యయంతో నిర్మించనున్నారు. ఈ బి.టీ.రోడ్ల పనులను సోమవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ భూమి పూజ చేసి, అనంతరం హిటాచ్చి డ్రైవర్ మారి స్వయంగా పనులను ప్రారంభించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అతుకులు, గతుకులమయైన సాంబయ్య కండ్రిగ - కట్టమంచి రహదారి దీర్ఘకాలిక సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపామన్నారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్.ఇది కూటమి ప్రభుత్వం.., రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి పాలనా దక్షతకు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.ఈ బి.టీ రోడ్ల నిర్మాణం పూర్తి అయితే చిత్తూరు నగరం నూతన హంగులను సంతరించ ుకుంటుందని వారు తెలియజేశారు. అంతేకాకుండా ఎన్నో ఏండ్లుగా నరకయాతన అనుభవిస్తున్న స్థానిక ప్రజలకు ఉపశమనం కలుగుతుందని ఎంపీ, ఎమ్మెల్యే అన్నారు.కాగా సాంబయ్య కండ్రిగ - కట్టమంచి రహదార్ల నిర్మాణ పనులకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ భూమి పూజ చేయడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి, ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ కుమారి అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, 5వ డివిజన్ కార్పొరేటర్ హరిణి రెడ్డి, ఎమ్మెల్యే సోదరులు జీవన్ , కార్పొరేటర్ అశోక్, చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై ఆకస్మిక తనిఖీలు

- **బట్ట సంచుల వాడకం పై అవగాహన కల్పించిన అధికారులు**
- **SWM-2019 చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవు..**
- **జరిమానాలు విధిస్తాం షాపులు సీజ్ చేస్తామని మున్సిపల్ అధికారుల హెచ్చరిక**

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు దాడులు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని పలు టిఫిన్ సెంటర్లు, కిరాణా దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు జరిపారు. ఈ సందర్భంగా వ్యాపారులు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకొని రూ. 3,000 జరిమానాలు విధించారు. అంతేకాక బట్ట సంచుల వాడకం పై వ్యాపారులకు అవగాహన కల్పించారు.

### సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు చెక్

తనిఖీల అనంతరం కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ..'ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి పెద్ద ముప్పు. ప్రభుత్వం నిషేధించిన తర్వాత కూడా కొందరు దుకాణదారులు ప్లాస్టిక్ సంచులను వాడుతున్నారు. ఇకపై ఇలాంటి వారు ఎవరైనా పట్టుబడితే భారీ జరిమానాలు విధించడమే కాకుండా, అవసరమైతే షాపులు సీజ్ చేస్తామ'ని హెచ్చరించారు.

### ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి




కమిషనర్ మరింత స్పష్టంగా మాట్లాడుతూ..ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి. లేనిచో కఠిన చర్యలు తప్పవు. వ్యాపార కార్యకలాపాల వల్ల వెలువడిన చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలి. ఇలా చేయని పక్షంలో SWM-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుంద'ని తెలిపారు.

### ప్రజల సహకారం అవసరం

అధికారుల ప్రయత్నాలతో పాటు ప్రజలు, వ్యాపారులు కూడా ముందుకు రావాలని ఆయన కోరారు. 'ప్లాస్టిక్ బదులు బట్ట సంచులు, కాగిత సంచులు వాడితే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడినట్టే అవుతుంద'ని చెప్పారు. ఈ తనిఖీల కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్, హేమంత్, మున్సిపల్ సిబ్బంది, జవాన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో యువకుడి దారుణ హత్య



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి యువకుడి హత్య కలకలం రేపింది. జగిత్యాల పట్టణంలో సుతారిపేటకు చెందిన యువకుడు నహీముద్దీన్ ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు స్థానికులు వెల్లడించారు . సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు., హత్య కు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వికలాంగులకు రూ,6000 పెన్షన్ను మంజూరు చేయాలి




**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 15 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో వికలాంగులకు రూ,6000 పెన్షన్ ఇస్తామని చెప్పడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఇంతవరకు వికలాంగుల పెన్షన్లు పెంచలేదని ఎమ్మార్పీఎస్ మరికల్ మండల అధ్యక్షుడు ల్యాబ్ నరసింహ అన్నారు. సోమవారం తహసీల్దార్ ఆఫీస్ దగ్గర వికలాంగులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వాళ్ళ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తాసిల్దార్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# సూది మందు వికటించి విద్యార్థి మృతి

### గ్రామంలో ఆర్ఎంపి వద్ద చికిత్స చేస్తుండగా అపస్మారక స్థితి లోకి వెళ్లిన బాలిక సుహానా



**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి:** ఆర్ ఎం పి వైద్యం వికటించి విద్యార్థిని మృతి చెందిన ఘటన సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో చోటు చేసుకుంది. బడే సాహెబ్, బంధు మిత్రులు తెలిపిన వివరాల ప్రకారం నడిగూడెం కస్తూర్బా స్కూల్లో సుహాన (13) 8వ తరగతి చదువుతుంది. మూడు రోజుల క్రితం జ్వరం వస్తుందని ఇంటికి వచ్చింది. గ్రామంలో ఆర్ఎంపి డాక్టర్ ను ఆశ్రయించగా జ్వరానికి సంబంధించిన టెస్టులు చేపించుకొని రమ్మని తెలిపారు. టెస్టులన్నీ ఆర్ఎంపి డాక్టర్ కు చూపించగా ఎక్కువ మోతాదులో ఇంజక్షన్ ఇవ్వడంతో అక్కడికక్కడే ఫిట్స్ వచ్చి మృతి చెందిందని మేనమామ బడే సాహెబ్ అన్నారు

# దసరా మహొత్సవాలకు జిల్లా అధికారులను ఆహ్వానించిన ఈవో



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి సెప్టెంబరు 15 :** చౌడేపల్లి మండలం దేవుపల్లి గ్రామంలో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజల్లుతున్న, కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు ఈనెల 23.09.2025 నుండి 02.10.2025 వరకు జరగబోవు దసరా మహొత్సవాల సందర్భంగా ఈరోజు చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, డిఎఫ్ఓ భరణి, పలమనేరు ఆర్డిఓ భవాని గార్లు కలిసి దసరా మహొత్సవాలను నందున హాజరు కావాలని శ్రీ అమ్మవారి కృపకు పాత్రలు కావలసిందిగా కోరడమైనది వీరికి దేవస్థానం ఉప కమిషనర్ మరియు కార్య నిర్వాహ అధికారులు జే ఏకాంబరం గారు మరియు దేవస్థాన అర్చకులు శ్రీ ఎజి గంగిరెడ్డి దీప్తి కృష్ణమూర్తి పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన న్యాలపట్ల నరసవ్వ ఇటీవల మృతి చెందగా సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. నరసవ్వ మృతికి గల కారణాలను ఆడిగి తెలుసుకున్నారు. నరసవ్వ కుమారులు నాలపట్ల మల్లయ్య, వీరయ్య ,నరసయ్య ,గౌరయ్యలకు అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. రసమయి వెంట పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, మాజీ ఎంపీటీసీ గుడెల్లి ఆంజనేయులు, బిసి సెల్ మండల అధ్యక్షులు చింతల రవి ,గునుకుల కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నేలపట్ల శంకర్, గుండ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కాలువ సంతోష్, గుండ్లపల్లి స్టేజ్ గ్రామ శాఖ అధ్యక్షులు పంబాల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# కేజీబీవీ లో వేకెన్సీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం కు చెందిన కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం లో అటెండర్, స్వీపర్ మరియు వాచ్మెన్ పోస్టులు ఖాళీలుగా ఉన్నాయని మండల విద్యాధికారి శ్రీ రామయ్య గారు ఒక ప్రకటనలో తెలిపినారు. ఇట్టి పోస్టులకు గన్నేరువరం మండలంలోని గ్రామాలకు చెందిన10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళలు అప్లై చేసుకోవాలని కోరినారు. అర్హులైన మహిళలు గురువారం సాయంత్రం నాలుగు గంటల లోపు గన్నేరువరం మండల కేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ లో అప్లికేషన్ అందజేయాలని సూచించారు.


# ఫీజ్ రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని అధ్యాపకుల నిరసన



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రభుత్వం గత 4సం.లుగా బకాయి పడిన కళాశాలల ఆర్టీఎఫ్(విద్యార్థుల ట్యూషన్ ఫీజు) విడుదల చేయాలని పట్టణంలోని హాసిత మహిళ డిగ్రీ కళాశాలలో అధ్యాపక బృందం నల్ల బ్యాడ్జీలతో సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలలో పెండింగ్ ఉన్నటువంటి ఫీజులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజులు రాక కళాశాలల భవనాల బిల్లులు, అధ్యాపకుల జీతాలు, చెల్లించలేని పరిస్థితి దాపురించి, కళాశాలలు మూతపడే స్థితికి వచ్చినదని, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఆర్టిఎఫ్ ఫీజు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ భాస్కర్ చిత్రపటానికి నివాళులు

**తిప్పన విజయసింహా రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ఈదులగూడకు చెందిన సీనియర్ రిపోర్టర్ దండ భాస్కర్, టీవీ5 మరియు సిటీ కేబుల్ ఇటీవలే పరమపదించారు.. సోమవారం వారి దశదినకర్మను వారి కుటుంబ సభ్యులు పట్టణంలోని షాబునగర్ లో గల ఏఆర్సి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ పెద్దకర్మకు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భాస్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ధనావత్ చిట్టిబాబు నాయక్, ధనావత్ బాలాజీ నాయక్, ఆంగోతు హాతిరాం నాయక్, గంటా శ్రావణ్ రెడ్డి, ఐల వెంకన్న, ఎర్రమల దినేష్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, రమావత్ వినోద్ నాయక్, లింగా నాయక్, రమేష్ నాయక్, బాలా నాయక్, రవి నాయక్, సీనియర్ పత్రిక విలేకరులు మరియు ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు మరియు భాస్కర్ గారి కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

# ఎంఐఎం కేవలం ముస్లింల పార్టీ కాదు

- **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : అసదుద్దీన్ ఓవైసీ**
- **కుల మతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని కోరుట్ల నాయకులకు సూచనలు**
- **రాత్రి పగలు లేకుండా కృషి చేస్తున్న ఎం.ఏ. రఫీ సేవలకు అభినందనలు**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యమని పార్టీ అధినేత స్పష్టం**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** హైదరాబాద్ దారుస్సలాం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆదివారం జరిగిన ఎంఐఎం పార్టీ రాష్ట్ర నాయకుల సమావేశంలో పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఎంఐఎం పార్టీ కేవలం ముస్లింల పార్టీ కాదు. అన్ని కులాల, మతాల ప్రజలకు సమానంగా సేవ చేయడమే మా లక్ష్యమ'ని ఆయన స్పష్టం చేశారు.

**కోరుట్ల నాయకులకు ప్రత్యేక ప్రస్తావన**

కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎం.ఏ. రఫీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తీరు అభినందనీయమని ఓవైసీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'ప్రజా సేవలలో ఆయన చూపుతున్న తపన భేష్. అలాంటి నాయకుల వల్లే పార్టీ బలోపేతం అవుతుంద'ని అన్నారు.

**24ఐ7 ప్రజలకు అందుబాటులో ఉండాలి**

'ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంఐఎం నాయకులను సంప్రదించాలి. ఎంఐఎం నాయకులు 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండి కుల మతాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల'ని ఓవైసీ సూచించారు.

**రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం ఎక్కువ స్థానాల్లో విజయం సాధించాలని, దాని కోసం ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని ఆయన పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు. 'ప్రతి పట్టణం, మండలం, గ్రామంలో పార్టీ నాయకులు కృషి చేస్తే ప్రజల ఆదరణ మరింత పెరుగుతుంద'ని ఓవైసీ అన్నారు.

**రఫీకి ఘన సన్మానం**

సమావేశంలో ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎం.ఏ. రఫీని పూలదండతో సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల నుండి వచ్చిన నాయకులతో పాటు కోరుట్ల నాయకులు అబ్దుల్ వాజిద్ (కార్యదర్శి), మహమ్మద్ నిజాముద్దీన్, కే. సురేష్ (సహాయ కార్యదర్శులు), మహమ్మద్ ముజాహిద్ ఖాన్ (ఖజాంచీ), మహమ్మద్ సల్మాన్, మహమ్మద్ సమీర్ (ఎగ్జిక్యూటివ్ మెంబర్స్) తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలి



- **ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి, విహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలంపల్లి నరేందర్ డిమాండ్**
- **దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయం ముట్టడి**

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 15 :** వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని ఎంఆర్పిఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి, వీహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలంపల్లి నరేందర్ లు డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని పెన్షన్ దారులతో కలసి వీ హెచ్ పి ఎస్, ఎంఆర్పిఎస్ నాయకులు సోమవారం ముట్టడించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం ఆర్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ, వీహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలంపల్లి నరేందర్ కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని వారు డిమాండ్ చేశారు.వికలాంగులకు మరియు వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు,చేనేత కార్మికులకు, బీడీ,గీత కార్మికులకు మరియు కండరాల క్షీణత 15000/- పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 నుండి 6000,మరియు చేయూత పెన్షన్ దారులకు 2000 నుండి 4000 ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం లోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు. పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ ఈ రోజు వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్పీఎస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) దేవరకద్ర తహశీల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు.పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తహశీల్దార్ వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో విహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలంపల్లి నరేందర్, దేవరకద్ర మండల ఇంచార్జ్ పారిజాత, మండల అధ్యక్షుడు వెంకటేష్, జిల్లా నాయకురాలు లక్ష్మీ,రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- **మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు**
- **సెప్టెంబర్ 17న ఊరేగింపు, నిమజ్జనం**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో విశ్వకర్మ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వేడుకలను ప్రారంభించారు.

**శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, హెూమాలు**

ఈ వేడుకల సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వచ్చే మూడు రోజులపాటు విశ్వకర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజు భక్తులు విస్తృతంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

**ఆవిర్భావ దినోత్సవం ప్రత్యేకం**

సెప్టెంబర్ 17న విశ్వకర్మ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పుర వీధులలో భవ్యంగా ఊరేగించి అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు టీ.వి. సత్యం, పట్టణ అధ్యక్షులు సంకోజు వెంకటరమణ, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు మూగల మారుతి, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సంతోష్, పట్టణ అధ్యక్షులు గుగ్గిల్ల సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు నాంపల్లి రామస్వామి, కుంబోజు నారాయణ, గాజోజు నిరంజన చారి, కొత్తపెల్లి



శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
16 సెప్టెంబర్2025


# మహిళల సంక్షేమం, ఆరోగ్యం దిశగా కాంగ్రెస్ పోరాటం

- మహిళ సాధికారతే లక్ష్యం
- జగిత్యాలలో ఘనంగా మహిళా కాంగ్రెస్ 41వ ఆవిర్భావ వేడుకలు
- మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంపే ప్రధాన ఉద్దేశ్యం
- ఇందిరా గాంధీ వారసత్వాన్ని కొనసాగిస్తున్నాం : జీవన్ రెడ్డి




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**మహిళ సాధికారతే ప్రధాన లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ ఆవిర్భవించిందని, మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచడం కోసం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మహిళా కాంగ్రెస్ 41వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**చరిత్రాత్మక అడుగులు**

ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ..1940 నుంచే మహిళా కాంగ్రెస్ ఆవిర్భావానికి పునాదులు పడగా, 1952లో అధికారికంగా మహిళా విభాగం ఏర్పాటైంది. 1983లో ముంబయి లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో స్వతంత్ర సంస్థగా, 1984లో బెంగుళూరులో జరిగిన జాతీయ సమావేశంలో మహిళా కాంగ్రెస్ ఫ్రంటల్ ఆర్గనైజేషన్‌గా అవతరించింది. అప్పటి నుండి మహిళా అభ్యున్నతి, ఆరోగ్యం, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అలుపెరుగని పోరాటం చేస్తూ వస్తోంద'ని వివరించారు.

**మహిళల కోసం అవగాహన కార్యక్రమాలు**

మహిళల ఆరోగ్యం కోసం ప్రియదర్శిని ఉడాన్ యోజన ద్వారా పేద మహిళలకు శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ చేయడంతో పాటు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తున్నామని విజయలక్ష్మి చెప్పారు. మహిళా కాంగ్రెస్ బలోపేతం చేయడం ప్రతి సభ్యురాలి బాధ్యతగా పేర్కొన్నారు.

**కాంగ్రెస్ ఘనత మహిళ సాధికారతలోనే**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..'భారత తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ 40 ఏళ్ల క్రితం మహిళా కాంగ్రెస్‌ను స్థాపించారు. మహిళ సాధికారత, రాజకీయ ప్రాతినిధ్యం పెంపు, ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమయ్యాయి. స్థానిక సంస్థల్లో 33% మహిళల ప్రాతినిధ్యం సమర్థవంతంగా వినియోగించుకోవాలి. కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళా చేరువ చేయాల'ని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత, జిల్లా ఉపాధ్యక్షురాలు అల్లాల సరిత, మేడిపల్లి మండల అధ్యక్షురాలు మ్యాదరి లక్ష్మి, మహిళా నాయకులు లత, రూప, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మర్షి గురూజీ సిద్దేశ్వర తీర్థ ఆశ్రమాన్ని సందర్శించిన మారిషస్ ప్రధానమంత్రి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి, సెప్టెంబర్ 15:** రామచంద్రాపురం మండలం,సి రామాపురం లో వున్న బ్రహ్మర్షి గురూజీ సిద్దేశ్వర తీర్థ ఆశ్రమాన్నే మారిషస్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రాంగులం, ,వీణా రాంగులం దంపతులు సందర్శించారు.సిద్దేశ్వర తీర్థ ఆశ్రమ పీఠాధిపతి బ్రహ్మర్షి గురువానంద గురుజీ, రాష్ట్రదేవాదాయ,ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, తిరుపతి యంపి గురుమూర్తి,చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని,తుడా అధ్యక్షులు దివాకర్ రెడ్డిలతో మారిషస్ ప్రధానమంత్రికి శంఖానాధంతో అపూర్వ స్వాగతం పలికారు.ప్రధానమంత్రి దంపతులను పీఠాధిపతి బ్రహ్మర్షి గురువానంద గురూజీ శాలువాలు కప్పి ,ప్రత్యేక జ్ఞాపికలను అందించి, ఆశిర్వదించారు.ఈ సందర్భంగా బ్రహ్మర్షి గురువానంద గురూజీ మాట్లాడుతూ ఉన్నత స్థితిలో ఉండినా సింపుల్ గా జీవనం సాగించటం నవీన్‌చంద్ర రాంగుళం ప్రత్యేకత అని ప్రశంసించారు. డా నవీన్‌చంద్ర రాంగుళం తండ్రి శివశంకర్ రాంగుళం మారిషస్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేయడం వలన"మారిషెష్ పితామహుడు"గా పేరుగాంచినట్లు తెలిపారు. నవీన్‌చంద్ర రాంగుళం చేపట్టిన ప్రజా సేవకు గుర్తింపుగా ఇప్పటికే నాలుగు పర్యాయాలు మారిషస్ ప్రధానమంత్రిగా ఎంపికయ్యారని తెలిపారు.మరింత దీర్ఘ కాలం నవీన్‌చంద్ర రాంగుళం ఉన్నత పదవిలో ఉండగలరని గురూజీ ఆశాభవం వ్యక్తం చేసారు. మారిషన్ ప్రధాన మంత్రి డా, నవీన్‌చంద్ర రాంగుళం దంపతులను "లక్ష్మీనారాయణలు"గా గురూజీ పేర్కొన్నారు. బ్రహ్మర్షి ఆశ్రమం నుంచి మారిషస్ దేశంలో విద్య వైద్య అభివృద్ధికి వెయ్యి మిలియన్ల డాలర్లను వితరణ చేస్తున్నట్లు గురూజీ ప్రకటించారు.మారిషష్ ప్రధానమంత్రి డాక్టర్ నవీన్‌చంద్ర రాంగుళం మాట్లాడుతూ హిందువుగా బ్రహ్మర్షి ఆశ్రమానికి రావటం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు గురూజీ ఆశీస్సులతో తాను నాలుగు సార్లు మారిషష్కు ప్రధానమంత్రి అయ్యానని తెలిపారు. గురూజీకి కృతజ్ఞతలు తెలియజేసి,వారి ఆశీస్సులు పొందటానికి ఆశ్రమానికి వచ్చానని మారిషన్ ప్రధాన మంత్రి డా, నవీన్‌చంద్ర రాంగుళం తెలిపారు. అనంతరం గురూజీ ఆశ్రమం నుండి తిరుమల శ్రీవారి దర్శనానికి బయలుదేరి వెళ్లారు.రామచంద్ర పురం బ్రహ్మర్షి ఆశ్రమం వద్ద తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఆర్ సి పురం తహసిల్దార్ మధుసూదన్ రావు పలువురు అధికారులు మారిషన్ ప్రధాన మంత్రి డా, నవీన్‌చంద్ర రాంగుళం గారికి వీడ్కోలు పలికారు.

# అర్జీలు ను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలి

- పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు ను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలి
- ఎస్పీ బి.ఉమామహేశ్వర్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :**చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అర్జీ దారులకు భరోసా కల్పించారు. బాపట్ల జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి. ఉమామహేశ్వర్ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర పలు సమస్యలతో 54 మంది అర్జీదారులు పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమానికి విచ్చేశారు. ఎస్పీ గారు వారితో ముఖాముఖీ మాట్లాడి, వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీలను విచారించి చట్ట పరిధిలో పరిష్కరిస్తామని వారికిభరోసానిచ్చారు.పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా చట్టపరంగా విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని అధికారులను హెచ్చరించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సి.సి.ఎస్. డి.ఎస్.పి. పి. జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్. సెల్ ఎస్ఐ. ఏ.నాగేశ్వరరావు తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

**చందోలు ఎస్సై శివకుమార్**



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (చందోలు) :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి అని చందోలు ఎస్సై శివకుమార్ అన్నారు. బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం పరిధిలో చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద ఎస్సై శివకుమార్ మంగళవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. వాహన పత్రాలను తనిఖీ చేసి, వాహన పత్రాలు సరిగా లేని వాహనాలకు అపరాధ రుసుము విధించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు..

# ఏలేటి సోమిరెడ్డి కి నివాళులు

**నివాళులర్పించిన ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది**



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 15 :** వృత్తి నిర్వహణలో ఆత్మహత్యకు పాల్పడిన కంప్యూటర్ ఆపరేటర్ ఏలేటి సోమిరెడ్డికి నివాళులర్పించిన ఎంపీడీవో పసరగొండ రవి,కార్యాలయం సిబ్బంది నల్లబెల్లి మండల కార్యాలయంలో కార్యాలయం సిబ్బంది. తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆత్మహత్యకు పాల్పడిన ఏలేటి సోమిరెడ్డి ని స్మరించుకుంటూ నివాళులర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పసరగొండ రవి, సీనియర్ అసిస్టెంట్ శారద, జూనియర్ అసిస్టెంట్ శైలేజ్, పరమజ్యోతి, టైపిస్ట్ గంగాధర్, కంప్యూటర్ ఆపరేటర్లు రఘువరన్, రజనీకాంత్, అఫ్రోజ్, మణి,విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పాల్గొన్నారు.

# వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలి

**మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గాజుల ఈశ్వరయ్య**



**నేటిసాక్షి/మంగపేట :** మండల తహసీల్దార్ కార్యాలయంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ తోట రవీందర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గాజుల ఈశ్వరయ్య మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పిసిసి అధ్యక్షుని హోదాలో ఉన్నా రేవంత్ రెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2000 నుండి 4,000 కు 4000 నుండి 6 వేలకు పెన్షన్ అమలు చేస్తామని మాట ఇచ్చి వృద్ధులు వితంతుల వికలాంగుల చేయూత పెన్షన్ దారులకు చేత ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన ఇప్పటివరకు పెన్షన్ పెంచడం పెన్షన్ దారులను మోసం చేయడమే అవుతుందని హెచ్చరించడం జరిగింది వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని సోమవారం మండల తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈనెల 20వ తేదీన మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలోని కార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి వేణు చిలుకూరి వెంకన్న పాయం కృష్ణ కొంపెల్లి ఉమారాణి మెట్టు లక్ష్మి ముత్తినేని నర్సింహారావు కొండా ముసలయ్య లగ్గ భాస్కర్ పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

12 మంగళవారం 16 సెప్టెంబర్2025


## యూరియా కోసం రైతుల ఆందోళన

**కౌలు రైతుకు హరిగోశ**

**వ్యవసాయ అధికారుల తీరుపై మండిపడిన స్థానిక రైతులు**




**నేటి సాక్షి మహబూబాబా ద్ (బి. ఆర్.నాయక్) సెప్టెంబర్ 15 :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని పెద్దనాగరం స్టేజి గత కొన్ని రోజులుగా యూరియా కొరత గ్రామాలకు చెందిన కొంత రైతులు వాళ్లకు ఉన్న భూమిని రైతులకు యూరియా బస్తా ఇవ్వమని అడిగితే ఏవో వినయ్ కుమార్ మీకు ఇచ్చేది లేదని చెప్పినారు. దొంగ పట్టా చేయించుకుని రైతు యూరియా బస్తాలను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటున్నాడు. కానీ నిజమైన రైతుకు యూరియా బస్తా లేదు రైతు ఏమి తోచక వరి నాటు వేసిన రైతు పొలమును వదిలి వస్తుందని రైతులు చాలా దుఃఖముతో ఉన్నారు. మండల అధికారులు దొంగ రైతులకే సహకరిస్తున్నారు. సాదాభాయినమ క్రమంలో ఒక లీడర్ తన పేరు మీద భూమి చేయించుకున్నారు ఇప్పుడు యూరియాకొరకు పట్టా పాస్ పుస్తకం లేకపోవడంతోటి రైతులు ఆందోళనకు దిగారు. చెందుతున్నారు పెద్దనాగరం రెవెన్యూ క్లస్టర్ పరిధిలోని యూరియాను సరఫరా చేయుటకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. విరమింపజేశారు. రైతుల ఆందోళన పై మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ ను వివరణ కోరగా మంగళవారం వరకు రెండు వందల బస్తాలు వచ్చాయని.. అట్టి యూరియాను క్లస్టర్ పరిధిలోని సుమారు 55 మంది రైతులకు వివిధ ప్రాంతాలకు కేటాయించమని వివరించారు. రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు**



**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే లబ్దిదారులకు ఏమైనా సమస్యలు వస్తే మండల కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు మీడియా ప్రకటనలో తెలిపారు అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పేద ప్రజలకు కనీస అవసరమైన గూడు (ఇల్లు) నివాస యోగ్యంగా నిర్మించి ఇవ్వాలనే మంచి లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి ఒక ఇందిరమ్మ ఇల్లు అనే గ్యారంటీ పథకం అమలు చేశారు అందులో భాగంగానే ఇందిరమ్మ ఇడ్ల మొదటి విడతగా కొందరు లబ్ధిధారులకు ఇందిమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. రెండవ విడతలో మిగతా వారికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి సీతక్క కృత నిశ్చయముగా వున్నారు. అందులో భాగంగానే మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మానాలు ప్రారంభం అయ్యాయి ఇండ్ల నిర్మాణం లో లబ్ధిదారులకు ఏలాంటి సాంకేతిక సమస్యలు కానీ ఆధార్ కార్డు తప్పు ఒప్పులుగాని అధికారుల వల్ల సమస్యలు తలెత్తినా లబ్ధిధారులు ప్రభుత్వం సూచించే విధంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే దశలలో బిల్లులలో ఆలస్యం కానీ ఇంకే రకమైన సమస్యలు వచ్చినట్లయితే మీ సమస్యలను నివృత్తి చేయుటకు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికి అందుబాటులో ఉంటుంది మీ సమస్య పరిష్కారం అయ్యే విధంగా మెము మీకు అన్ని విధాలుగా సహకరిస్తాము అని చెట్టిపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.

## పెండింగ్ స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలి

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్..**



**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్ ):** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ తక్షణమే విడుదల చేయాల బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం లో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడ్డది అని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలు కట్టబెడుతూ, పేద విద్యార్థులు స్కాలర్ షిప్ మీదే విద్యని కొనసాగిస్తున్న విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నేటికి ఎనిమిది వేల కోట్ల రూపాయలను పెండింగ్ పెట్టడం వలన కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని, అలాగే కళాశాల యజమాన్యం కూడా అత్యధిక అప్పులు చేసి భవనాలకు అద్దె చెల్లిస్తున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. అలాగే ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ప్రైవేట్ కళాశాలల యజమాన్యం ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యజమాన్యం స్కాలర్ షిప్ మీద విద్యార్థులను కళాశాలలో చేర్చుకునే పరిస్థితి లేకుండా పోయింది అని తెలిపారు. పేద విద్యార్థులు స్కాలర్ షిప్ ఆధారపడి చదువుకుంటున్న ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజీల పెండింగ్ ఫీజు బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని, లేనిపక్షంలో కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని. స్కాలర్ షిఫ్ ప్రభుత్వం బిక్ష కాదు విద్యార్థుల హక్కు అని తెలిపారు.

## స్మార్ట్ న్యూ రైస్ కార్డు ల ద్వారానే బియ్యం పంపిణీ

**ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్**




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** స్మార్ట్ న్యూ రైస్ కార్డు ల ద్వారానే బియ్యం పంపిణి జరుగనుందని ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు. స్మార్ట్ న్యూ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్లో సోమవారం జరిగింది.ప్రభుత్వం నుంచి విడుదలైన స్మార్ట్ న్యూ రైస్ కార్డులను ప్రజల ఇంటి వద్దకే అందిస్తామని ఇంచార్జి సంయుక్త కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 1,123 చౌక ధరల దుకాణాలు నడుస్తున్నాయన్నారు. వాటి పరిధిలో 4,71,382 రైస్ కార్డులు ఉన్నాయన్నారు. ఇక రైస్ కార్డులకు బదులుగా వాటి స్థానంలో స్మార్ట్ న్యూ రైస్ కార్డులను ప్రభుత్వం ఇస్తుందన్నారు. 15వ తేదీ నుంచి ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించగా ఆమేరకు పంపిణీ ప్రక్రియను ప్రారంభించామన్నారు. జిల్లాకు 4.71 లక్షల స్మార్ట్ న్యూ రైస్ కార్డులు వచ్చాయన్నారు. సచివాలయాల ఉద్యోగులు ఇంటింటికి వచ్చి అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తారన్నారు. అన్ని ప్రాంతాలలో కార్డుల పంపిణీ జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు ఎంపీడీవోలు పర్యవేక్షించాలని సూచించారు. వీటి వినియోగం కొరకు ఇ-పాస్ యంత్రాలను ఇప్పటికే జిల్లాకు విడుదల చేసిందన్నారు. ఎవరూ ఆందోళన చెందరాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పి గ్లోరియా, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి అమీర్ బాషా, డి ఎల్ డి ఓ విజయమ్మ, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, ఉప కలెక్టర్ లవన్న, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



**తిరుమలగిరి అశోక్**

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం లో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడ్డది అని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలు కట్టబెడుతూ, పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ మీదే ఆధారపడి చదువుకుంటున్న సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం నేటికి ఎనిమిది వేల కోట్ల రూపాయలను పెండింగ్ పెట్టడం వలన కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని, అలాగే కళాశాల యాజమాన్యాలు కూడా అత్యధిక అప్పులు చేసి భవనాలకు అద్దె చెల్లిస్తున్న సందర్భాలు మరియు ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులలో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ మీద విద్యార్థులను కళాశాలలో చేర్చుకునే పరిస్థితి లేకుండా పోయింది ఫీజు రియంబర్స్మెంట్ అందగా ఎన్నో కళాశాలలు నేటికీ అప్పుల పాలై మూసివేసిన సందర్భాలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయని, పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్న ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజీల పెండింగ్ ఫీజుబకాయలను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని, లేనిపక్షంలో కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, పోలగాని వెంకటేష్ గౌడ్, జక్కా నాగేశ్వరరావు, గంగాధరరవినరేష్, శంకర్, పృథ్వి, రవి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

- **విజ్ఞానాభివృద్ధికి పునాది గురువు... మీరా**
- **ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి..బట్టు కెవల్ పంత్**



**నేటి సాక్షి చిలుకూరు:** చిలుకూరు మండలం రామాపురం గ్రామంలోని అంబేద్కర్ కాలనిలో గల ప్రాథమిక పాఠశాల నందు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది.పౌండేషన్ ఉపాధ్యక్షులు బట్టు కెవల్ పంత్ మాట్లాడుతూ విద్యతోనే ప్రతి ఒక్కరూ రాణించటం జరుగుతుందని.... విద్య నేర్పిన గురువును,జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నటికీ మరవకూడదని తెలియ జేశారు.కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ ఫౌండేషన్ అండగా ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రాయబారపు వెంకటరమణ ప్రధానో పాధ్యాయురాలు అందె. భవాని,మీసాల.లింగయ్య, ప్రాథమిక పాఠశాల ఎయంసి మాజీ చైర్మన్ నిదానపు సోమయ్య, ఫౌండేషన్ కోశాధికారి అంజి, కార్యదర్శి బెల్లంకొండ నరేష్, ప్రచార కార్యదర్శి షేక్ మీరా, సభ్యులు బసవయ్య, కోత్తపల్లి.రాము, ఆరె.విరేంద్ర కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు డి. రామ్మూర్తి, డి.విరబాబు, వి.స్వాతి. యం.శాంతి, పాల్గొన్నారు.

## దివ్యాంగులను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం



- **విహెచ్ పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు..**

**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్):** గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులు, వృద్ధులు పింఛన్ పెంచాలని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వికలాంగుల హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు అన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మునగాల మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు 6 వేలు, ఇతర పింఛన్లను 4 వేలు రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రక్తహీనత, కండరాల క్షీణిత, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు నెలకు 15వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, లంజపల్లి శీను, పంది గోపమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్ సాగర్ కు పెరిగిన వరద ఉధృతి



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం భారీ నీటిపారుదుల ప్రాజెక్టు కోయిల్ సాగర్ లో సోమవారం వరద ఉధృతి బాగా పెరిగింది. దీంతో ప్రాజెక్టు 1 షట్టర్ తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండడంతో వరద నీరు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. దీంతో షెట్టర్ ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు. కోయిల్ సాగర్ పూర్తి నీటి నిల్వ స్థోమత మొత్తం 32.5 ఫీట్లు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 32.4 ఫీట్లకు చేరింది.ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరడంతో కోయిల్ సాగర్ నిండుకుండను తలపిస్తుంది. ప్రాజెక్టులో ఎక్కడ చూసినా కనుచూపుమేరా నీరే కనిపిస్తుంది. ప్రాజెక్టును చూడటానికి జిల్లా నలుమూలల నుండి పర్యాటకులు పెద్ద ఎత్తున కోయిల్ సాగర్ కు తరలివస్తున్నారు. దీంతో ప్రాజెక్టు వద్ద పర్యాటకుల సందడి కనిపిస్తుంది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
16 సెప్టెంబర్2025


# అపోలో యూనివర్శిటీలో ముగిసిన ఫిజియో ఫైవెస్టా- 2025



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు: ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ది అపోలో యూనివర్శిటీ, అలైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిజియో ఫైవెస్టా %-% 2025 వారోత్సవాలు సోమవారం విజయవంతంగా ముగిశాయి. సెప్టెంబర్ 8న ప్రారంభమైన ఈ వేడుకల్లో వారం రోజుల పాటు పలు సామాజిక, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలతో కలసి నిర్వహించారు. వృద్ధుల ఆరోగ్యానికి తోడ్పడే క్రమంలో చిత్తూరు తపోవనంలో ఉచిత ఫిజియోథెరపీ సేవలు అందించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చిత్తూరు కలెక్టర్ బంగ్లా నుండి పి.సి.ఆర్. సర్కిల్ వరకు ఫిజియో ర్యాలీ నిర్వహించారు. అలాగే ఫిజికల్ ఫిట్‌నెస్ శిక్షణలు, క్రీడా పోటీలు, క్విజ్ పోటీలు, జుంబా డ్యాన్స్ వంటి వైవిధ్యభరితమైన కార్యక్రమాలు నిర్వహించారు.సోమవారం డా. ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో జరిగిన ముగింపు సమావేశంలో వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ "ఫిజియోథెరపీ ఆరోగ్య సంరక్షణలో కీలక విభాగం. దీని ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వారం రోజుల పాటు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు అభినందనీయం. ఈ ఏడాది థీమ్ 'హెల్తీ ఏజింగ్' (ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం). దీనిపై సమాజంలో అవగాహన పెంపొందించడంలో విద్యార్థులు, అధ్యాపకుల కృషి విశేషమైనది. ఈ స్ఫూర్తిని సంవత్సరం పొడవునా కొనసాగించాలని కోరుతున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సేతురామన్ సుబ్బయ్య, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ భాస్కర్ రెడ్డి, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, అలైడ్ హెల్త్ సైన్సెస్ హెడ్ డాక్టర్ సుచరిత, ఫ్యాకల్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.ఎల్. రమ్యకృష్ణ పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా ఫిజియో ఫైవెస్టా-2025ను విజయవంతం చేశారు.

# కేజీబీవీ సిబ్బందికి 11 నెలల వేతనాలు చెల్లించండి

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు.



**నేటి సాక్షి:కడప సెప్టెంబర్ 15 :** కడప జిల్లాలో గత సంవత్సరం నూతనంగా కేజీబీవీ టైపు -3,4 సిబ్బంది 45 మంది కలెక్టర్ ఆధ్వర్యంలో సెలెక్ట్ అయ్యి ఉద్యోగాలు చేస్తున్నారని అయితే వారికి ఉద్యోగం పొందిన నాటి నుండి నేటి వరకు 11 నెలలుగా వేతనాలు అందకపోవడంతో మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతిస్ సోమవారం పీజిఆర్ఎస్లో ఫిర్యాదు చేసిన ఆందోళన చేసిన పరిష్కారానికి నోచుకోవడం లేదని ఇది చాలా అన్యాయమని తక్షణమే వారికి రావాల్సిన వేతనాలు విడుదల చేయాలని సాక్షాత్తు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారి శాఖలో 11 నెలలుగా వేతనాలు తీసుకోకుండా ఉన్న ఉద్యోగుల పట్ల మంత్రిగారు దృష్టి కేంద్రీకరించి వేతనాలు విడుదలకు కృషి చేయాలని లేని పక్షంలో విజయవాడ ఎస్పీడీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామని ఏఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎం. రమేష్ బాబు, కడప జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు చాంద్ భాషలు అన్నారు... సోమవారం ఉద్యోగుల వేతనాల విడుదలపై అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ దేవానంద రెడ్డి గారిని కలిసి వినతి పత్రం అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కేజీబీవీ రిక్రూట్మెంట్లో ఉద్యోగాలు పొందిన వారికి నెలనెలా వేతనాలు విడుదల అవుతున్నాయని అయితే కడప జిల్లాలో మాత్రమే వేతనాలు విడుదల చేయడం లేదని వారు అన్నారు.. నెలనెలా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని అయినా కూడా అధికారుల విన్నపం మేరకు ఉద్యోగాలు చేస్తున్నారని సక్రమంగా విధులకు హాజరవుతున్నారని వారి పట్ల వివక్షత ఎందుకు చేస్తున్నారని వారన్నారు. ప్రతి సోమవారం కలెక్టర్ దృష్టికి పిజిఆర్ఎస్లో ఫిర్యాదు చేస్తున్న వారి సమస్య పరిష్కారం కావడం లేదని వారు తెలిపారు.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారు వీరి సమస్యపై దృష్టి కేంద్రీకరించి తక్షణమే వీరికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.. వీరు స్టేట్ సర్వ శిక్ష అభియాన్ అధికారులచే ఉద్యోగాలు పొందాలని వీరి పట్ల నిర్లక్ష్యం తగదు అన్నారు.. 11 నెలలుగా వేతనాలు రాకున్నా విధులు నిర్వహిస్తున్న వీరికి పూట ఎలా గడవాలని కుటుంబ పోషణ ఎలా అని వారు అన్నారు.. తక్షణమే రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వేతనాల విడుదలకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎస్పిడి కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు..

# ఏకపక్షంగా వ్యవహరిస్తే మేం సహించం



## తయ్యూరు పాయకట్ట ప్రజలు తీర్మానం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** శ్రీరంగారాజపురం మండలానికి తలమానికమైన శ్రీ ఆరిమాణి గంగమ్మ దేవస్థానం నవరాత్రి బ్రహ్మోత్సవంలో భాగంగా.... కొంతమంది నాయకులు, ఆలయ ఈఓ ఏకపక్షంక వ్యవహరిస్తూ తయూరు పాయకట్ట ప్రజలను విస్మరించి... కొన్ని వందల దశాబ్ద కాలం నుంచి ఆలయానికి ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్న యార్వ లింగారెడ్డి పేరును తొలగించి బ్రహ్మోత్సవ కరపత్రాలు ముద్రించడం వెనక దాగి ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నించారు కొన్ని వందల సంవత్సరం నుంచి ఆలయానికి ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్న యార్వ వంశస్థులు లింగారెడ్డి పేరును కరపత్రం నుంచి తొలగించిన కొంతమంది నాయకులతో కలిసి ఆలయ ఈవో వెంకట్రావు దేవాలయాన్ని రాజకీయ వేదికగా నిలిపారు ఇది క్షమించరాని నేరమని తయ్యూరు ఆయ కట్టు భక్తులు, ప్రజానీకం మండిపడుతున్నారు ఎన్నడు లేని విధంగా ఆలయంలో రాజకీయ సాంస్కృతికి నాంది పలుకుతున్న ఆలయ ఈవో పై తీవ్ర విమర్శలను దారితీస్తుంది ఇదే ధోరణి కొనసాగిస్తే.... తీవ్ర పరిణామాలు ఉంటాయని తయ్యూరు పాయకట్ట ప్రజలు హెచ్చరిస్తున్నారు అమ్మలగన్న అమ్మవారి ఆలయం ఒకరి జాగీర్ కాదని నిలదీశారు అందరూ కలిసి సమన్వయంతో నిర్వహించాల్సిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ రాజకీయ రగడ ఏమిని మండిపడ్డారు

# ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం ఉద్యమిద్దాం

## ఓలా ఓపర్ ర్యాపిడో సంస్థలు రద్దు చేయాలి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం వాహన మిత్ర పథకం కింద ఇస్తున్న 15000 రూపాయల నుంచి 25 వేలకు పెంచాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అందరి కార్మికులకు వాహన మిత్ర వర్తింపుచేయాలని కోరుతూ సిఐటియు ఏఐటీయూసీ ఐఎఫ్టియు అనుబంధ ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో భారీ ఎత్తున తిరుపతి కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది... ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు కేశారి రాధాకృష్ణ ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎస్ జయచంద్ర, ఐఎఫ్టియు నగర కార్యదర్శి లోకేష్ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి శివ,విజయ్ కుమార్ బి. వి రమణయ్య ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి నగర కార్యదర్శి ఎన్ డి రవి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అనంతపూర్ సభలో ప్రతి ఆటో కార్మికుడికి 15 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించాడు కానీ ప్రభుత్వం ప్రకటించిన తీరుతనులు పరిశీలిస్తే కేవలం 2.90 వేల మందికి మాత్రమే వర్తింప చేస్తామని దీనికి 470 కోట్లు కేటాయించడం జరిగింది . అయితే రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు 13 లక్షల 25 వేల మంది ఉన్నారు. వీరందరికీ ఈ పథకం కింద డ్రైవర్ కం ఓనర్ మరియు డ్రైవర్లు ఎక్కువమంది వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని యువగలం పాదయాత్రలో నారా లోకేష్ గారు ఇచ్చిన హామీ ప్రకారం వాటిని ఇప్పటివరకు అమలు చేయలేదు . దీనివల్ల చాలామంది ఆటో కార్మిక కుటుంబాలకు బాగుపడడానికి ఉపయోగపడుతుంది. ఆటో డ్రైవర్లు ఎక్కువమంది ప్రమాదవశాస్తూ చనిపోతుంటారు. వారికి ప్రభుత్వం నుంచి ఎక్కడ కూడా ఎక్స్‌గ్రేసియా గాని ఇన్సూరెన్స్ ఇవ్వడం కానీ చేయడం లేదు. దీని ఫలితంగా వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోవడానికి అవకాశం ఉంది. అదే విధంగా జీవో నెంబర్ 21 వలన ఎక్కువ మంది కార్మికులకు నష్టం జరుగుతున్నది. విపరీతమైన పెనాల్టీలు వేయడం జరుగుతున్నది. కాబట్టి దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. విదేశీల యాప్లను ఫలితంగా రాపిడో ఓలా ఉబర్ వలన ఆటో కార్మిక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి... తక్షణమే ఈ యాప్ల రద్దుచేసి ప్రభుత్వమే యాప్ ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఏటీసీ సెంటర్ల వల్ల ఫిట్నెస్ లేవనే కారణంతో రిజెక్ట్ చేస్తున్నారు. మీ సెంటర్లన్నీ ప్రైవేటు వాళ్లకు అప్పజెప్తున్నారు.దీనివల్ల నష్టం చేకూరు-స్తుంది. కాబట్టి తక్షణమే ఈ సెంటర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పురుషోత్తం రెడ్డి,వాసు, బాదుల్లా గోపి దీప,కుమార్ రాము ప్రసాద్ వెంకటేష్ సురేష్ వెంకటేష్ సతీష్ ప్రమీల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతి



**నేటి సాక్షి రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 15 :** మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లు తమ సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వె-ుమొరాండం సమర్పించారు. అంగన్వాడీలను నిర్వీర్యం చేసే విధంగా ప్రీ ప్రైమరీ స్కూల్లను ఏర్పాటు చేయడం తగదని, వాటిని అంగన్వాడీ టీచర్లకే అప్పగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రేవంత్ రెడ్డి సర్కార్ 18 వేతనం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సమస్యలు న్యాయమైనవే. మీ తరఫున రాబోయే అసెంబ్లీలో గళం విప్పుతాను. ముఖ్యంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు మీ పక్షాన పోరాటం కొనసాగిస్తాను అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీపల్లి టీచర్ల ప్రోత్సాహం...

## ఓపెన్ టెన్త్ లో చేరిన మరో మహిళా



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల కు చెందిన ఉపాధ్యాయులు అందిస్తున్న ప్రేరణ, ప్రోత్సాహంతో, అదే గ్రామానికి చెందిన మరో మహిళా ఓపెన్ టెన్త్ లో చేరారు. పాఠశాల హెచ్ యం , ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాల ఏ ఏ పి సి చైర్మన్ వాకిటి అరుణ ఇటీవల ఓపెన్ టెన్త్ లో చేరిన అందరికీ విషయం విదితమే. కాగా ఏడవ తరగతి వరకు చదివి మధ్యలోనే చదువు మానేసిన లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన వాకిటి అరుణ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సోమవారం దేవరకద్ర లోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఓపెన్ టెన్త్ కో ఆర్డినేటర్ గోపాల్ రెడ్డి సమక్షంలో ఓపెన్ టెన్త్ లో చేరారు. చదువుకోవాలనే ఆసక్తి, అభిరుచి కలిగిన అరుణను పాఠశాల లక్ష్మీ పల్లి హెచ్ యం కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి లు ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా అరుణకు అవసరమైన నోటు పుస్తకాలను, పెన్నులను పాఠశాల తరపున ఉచితంగా అందించి ఓపెన్ టెన్త్ లో రాణించాలని కోరారు.

# విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలో గాయత్రీమాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వకర్మ భగవానుని పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున త్వష్టబ్రహ్మ పూజ మంటప పూజలు మరియు సాముహిక విశ్వకర్మ వ్రతం చేయటం జరిగింది. అనంతరం భక్తులకు విషేకర్మ సూక్తం తో మహదాశీర్వచనం తీర్థ ప్రసాదాలు మరియు మహా అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు,గొల్లపల్లి పట్టణ,గొల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ నాయకులు స్థానిక రాజకీయ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కుల మత వర్గ వర్ణ జాతి భేదం లేకుండా అందరూ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అద్యక్షులు బలభక్తుల కిషన్ పట్టణ అద్యక్షులు కార్యదర్శిలుపోలుకల రాజగణేష్ దేవరకొండ కర్ణాకర్ మరియు కార్యవర్గ కమిటీ సంఘ సభ్యులు గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ యువజన సంఘం సభ్యులుఅందరూ పాల్గొన్నారు.

# పాలమూరులో ఆకట్టుకున్న టెక్నికల్ ఎగ్జిబిషన్

- జేపీఎన్ సి కళాశాల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్
- రింగ్, డిప్లమా విద్యార్థులచే 120 ప్రదర్శనలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 15 :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ లో ఉన్న ఇండోర్ స్టేడియంలో సోమవారం జెపిఎన్ సిఈ (జయప్రకా ప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల) ఆధ్వర్యంలో నిర్వహించిన టెక్ అవగంజ-2025 టెక్నికల్ ఎగ్జిబిషన్ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇంజనీర్స్ డే ఈ టెక్నికల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ న్యాయవాది వి.మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ న్యాయవాది మనోహర్ రెడ్డి ప్రసంగిస్తూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మ దినం పురస్కరించుకొని ఈ ఎగ్జిబిషన్ ఇక్కడ ఏర్పాటు చేయడము సంతోషకర విషయం అన్నారు. దీంతో చక్కగా పండుగ వాతావరణం కనిపిస్తు ందన్నారు. జె పి ఎన్ సి ఈ కళాశాల నుంచి కూడా మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లు తయారు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లాంటి ఎగ్జిబిషన్లు ఇతర ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేయాలని దాని ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం కు సంబంధించిన అంశాలపై అవగాహన ఏర్పడు తుందన్నారు. కళాశాల చైర్మన్ కేఎస్. రవికుమార్ మాట్లాడుతూ ఈ ఇండోర్ స్టేడియంలో 120 ప్రదర్శనలు ఇంజనీరింగ్ మరియు డిప్లొమా విద్యార్థులచే కళాశాల అధ్యాపకుల సలహాలతో తమ విద్యార్థులు స్వంతంగా ప్రాజెక్టులు తయారు చేశారన్నారు. వీటిలో 400 మంది విద్యార్థులు కృషి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శన పట్టణంలోని అందరు విద్యార్థులు చూడాలని కోరికతో ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. చిన్న చిన్న ఆలోచనలు దేశ భవిష్యత్ ను మారుస్తాయన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పుట్టి పెరిగిన వివిధ ప్రభుత్వ రంగాలలో పని చేసి పదవి విరమణ చేసిన 15 మంది ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 35 ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాల విద్యార్థులు, మరియు పాఠశాల విద్యార్థులు 3000 మంది ఈ ఎగ్జిబిట్స్ ను తిలకించారు. వీటిలో ప్రధానంగా మెకానికల్ విభాగానికి చెందిన 3డి ప్రింటర్, గో కార్ట్, సివిల్ విభాగానికి చెందిన కేబుల్ బ్రిడ్జి, ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన వెహికల్ డెన్సిటీ ట్రాఫిక్ లైట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన ఆన్ లైన్ పేమెంట్ ఫ్రాడ్ ప్రొటెక్షన్, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన స్మార్ట్ వీల్ చైర్, ఐ ఓ టి బేస్డ్ స్మార్ట్ మిర్రర్, ఎలక్ట్రానిక్ విభాగానికి చెందిన డ్రోన్ ఆటోమేటిక్ వాటర్ డిస్పెన్సర్ సందర్శకులను విశేషంగా ఆ కట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ చైర్మన్ సి. భాస్కర్,కార్యదర్శి వి. వెంకటరామరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణమూర్తి, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.వి.ఈ చంద్ర శేఖర్, పరీక్షల నిర్వహణ అధికారి కోటల సందీప్ కుమార్, కళాశాలలోని ఆయా విభాగాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# పెంచిన పెన్షన్ వెంటనే అమలు చేయాలి




- తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన వృద్ధులు, దివ్యాంగులు

**నేటి సాక్షి నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్15 :** పెంచిన పెన్షన్ వెంటనే అమలు చేయాలి. అని వృద్ధులు, దివ్యాంగులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. నల్లబెల్లి మండల తాసిల్దార్ కార్యాలయం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విహెచ్పిఎస్ ఎంఆర్పిఎస్ చేయూత పెంచేదారుల ఆధ్వర్యంలో ముట్టడి చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లబెల్లి మండల ఇంచార్జ్ జిల్లా ధర్మయ్య మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుని హోదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు, వితంతువులకు 2000 నుండి 4,000, వికలాంగులకు 4000 నుండి 6 వేలకు పెన్షన్ అమలు చేస్తామని మాట ఇచ్చి వృద్ధులు వితంతుల వికలాంగుల చేయూత పింఛన్దారుల చేత ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన ఇప్పటివరకు పెన్షన్ పెంచకుండా పెన్షన్ దారులను మోసం చేయడమే అవుతుందని హెచ్చరించడం జరిగింది. సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈనెల 20వ తేదీన మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలోని కార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వడానికి పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలుపుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పరికి రత్నం మాదిగ, వి హెచ్ పి ఎస్ విజయ్ కుమార్ మాదిగ, పోలేపాక అరుణ్ మామిడిపెల్లి భాస్కర్, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు,గీతా, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కలను బాధితలకు పంపిణీ

**ఎమ్మెల్యే పులివర్తి నాని**



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) తిరుపతి :** తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, చిన్నగొట్టుగల్లు, యర్రావారిపాలెం మండలాలకు సంబం దించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 27 లక్షల 50వేల 470 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి ఆధ్వర్యంలో.

**నేటి సాక్షి వికారాబాద్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం విజయవంతంగా అమలు చేయడం గురించి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డిఎంహెచ్వో ల తో సమన్వయ సమావేశం నిర్వహి ంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 న వికారాబాద్ పట్టణంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది, ఈ క్యాంపులో విధులు నిర్వహించడానికి నియమించిన వైద్యులు సిబ్బంది అందరూ కూడా విధులకు హాజరై సమన్వయంతో పనిచేసేలా చూడాలని సూచించారు, అక్టోబర్ రెండవ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే మహిళా ఆరోగ్య క్యాంపు ల గురించి చర్చించి ప్రణాళిక చేసుకోవడంజరిగింది. జూమ్ విధానం ద్వారా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కమిషనర్ అన్ని జిల్లాలలోని వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో క్యాంపు ల ఏర్పాటు గురించి సమీక్షించడం జరిగింది. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి హెల్త్ క్యాంపులలో మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు పనిచేయాలని ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, డి సి ఏచ్ ఎస్ డాక్టర్ ఆనంద్, తాండూర్ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మాలతి, కొడంగల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సునీత, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ పవిత్ర, డాక్టర్ బీబీ జానీ, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ గోపాల్, డాక్టర్ నిరోషా, డాక్టర్ ప్రవీణ్ , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి డిప్యూటీ డెమో శ్రీనివాసులు పాల్గొన్నారు.

# సాయి ప్రియ చిత్రపటానికి నివాళులు..

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్ ) :**మునగాల మండల పరిధిలోని సాలార్జంపేట ( ఎస్ ఎం పేట) గ్రామానికి చెందిన స్వర్గీయ దాసోజు సాయి ప్రియ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. సోమవారం ఎమ్మెల్యే వారి గృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**నేటి సాక్షి జిన్నారం:** ప్రభుత్వ భూములను ఆక్రమించి కబ్జాలకు పాల్పడుతున్న అక్రమార్కులపై రెవెన్యూ అధికారుల చర్యల మేరకు ప్రచురించిన యదార్ధ వార్త కథనాలపై లీగల్ నోటీసులతో బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, కు వినతి పత్రాన్ని అందజేశారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని అలీ నగర్ సర్వేనెంబర్ 27లోనీ తెలంగాణ కాలనీలో అక్రమార్కులు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తూ వచ్చిన ఫిర్యాదులపై రెవెన్యూ యంత్రాంగం ఆదేశాలతో కూల్చివేతలు చేయగా అట్టి వార్తలు పలు (మెట్రో ఈవినింగ్, సూర్య దినపత్రికల యాజమాన్యాలు) వార్తాపత్రికల్లో ప్రచురించడం ద్వారా అక్రమార్కులు పత్రికా స్వేచ్ఛ హరిస్తూ లీగల్ నోటీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని జర్నలిస్టులు పేర్కొన్నారు. బెదిరింపులతో పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వ్యక్తులపై తగు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు లీగల్ బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని బొల్లారం సిఐ రవీందర్ రెడ్డిని జర్నలిస్టులు కలిసి ఫిర్యాదు చేశారు. అక్రమార్కులపై కేసులు నమోదు చేసి పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరారు. బాధ్యులైన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిన్నారం మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన బాలిక



**నేటి సాక్షి చౌడేపల్లి సెప్టెంబర్ 15 :** చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం, ఆమినిగుంట పంచాయతీ, బూరగపల్లి గ్రామంలో నివసిస్తున్న కే సురేష్ అను వ్యక్తి యొక్క కుమార్తె మైనర్ అమ్మాయి అయిన కే దివ్యశ్రీ, వయసు 13 సంవత్సరాలు, 10-09-2015వ తేదీ మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో గ్రామంలోని ఆమె ఇంటి వద్ద నుండి ఇంటిలో వారికి చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. ఇంతవరకు ఆమె ఆచూకీ లభించలేదు. కావున 15-09-2023వ తేదీ చౌడేపల్లి పోలీస్ స్టేషన్ లో Cr.No. 83 / 2023 U/H Girl Missing కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. కావున తప్పిపోయిన బాలిక ఆచూకీ తెలిసిన వారు చౌడేపల్లి పోలీసులకు సమాచారం అందించగలరు. ఇట్లు సబ్ ఇన్స్పెక్టర్ చౌడేపల్లి పోలీస్ స్టేషన్ 9440900698సర్కిల్ ఇన్స్పెక్టర్ పుంగనూరు రూరల్ సర్కిల్ 9440900698

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
16 సెప్టెంబర్2025


# స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్





- మహిళలు, పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలకై
- ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు
- 17న జిల్లా ఆస్పత్రిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహణ
- ప్రతిరోజు 05 స్పెషల్ హెల్త్ క్యాంపులు
- జిల్లాలో మొత్తం 65 హెల్త్ క్యాంపు నిర్వహణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నేటి సాక్షి (భూమయ్య)మెదక్ జిల్లా :** జిల్లాలో 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేయాలని అధికారులనుక జిల్లా లెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుందని.. ఇందులో భాగంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి...వీటి ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన ముఖ్యమైన సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. స్వస్త్ నారిలో భాగంగా, సశక్త్ పరివార్ అభియాన్ శిబిరాలు జిల్లా అంతటా నిర్వహించడం జరుగుతుందని. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రధాన ఆరోగ్య కేంద్రాలలో మహిళలు, పిల్లల నిర్దిష్ట అవసరాలపై దృష్టి సారించి, అన్ని అంగన్‌వాడీలలో పోషణ్ మాహ్ వేడుకలతో పాటు ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తాయని కలెక్టర్ తెలిపారు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ కీలక అంశాలు కార్యకలాపాలు

### ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు AAM T

PHC%\T, CHCలు, జిల్లా ఆసుపత్రులు, వైద్య కళాశాలలు ప్రైవేట్ రంగ ఆసుపత్రులు/క్లినిక్‌ల లో మహిళల కోసం ఆరోగ్య శిబిరాల ఏర్పాటు

### అందించే సేవలు

స్క్రీనింగ్: అధిక రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, TB, నోటి/రొమ్ము/గర్భాశయ క్యాన్సర్ సికిల్ సెల్ & తలసేమియా స్క్రీనింగ్ (ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో)

లి స్పెషలిస్ట్ సేవలు: గైనే, కన్ను, ENT, చర్మం, మానసిక ఆరోగ్యం, దంతవైద్యం తల్లి మరియు పిల్లల సంరక్షణ:ANC తనిఖీలు పిల్లలకు రోగనిరోధకత MCP కార్డుల పంపిణీ అవగాహన & ప్రవర్తన మార్పు సెషన్‌లు ఋతు పరిశుభ్రత కౌమారదశ & తల్లి పోషణ వంట నూనె వినియోగం తగ్గింపు (10%) వెల్నెస్ & న్యూట్రిషన్ కౌన్సెలింగ్ కమ్యూనిటీ స్థాయిలో IEC/BCC కార్యకలాపాలు

### నిక్షయ్ మిత్ర నమోదు డ్రైవ్

TB రోగులను దత్తత తీసుకోవడాన్ని ప్రోత్సహించడం

లి "నిక్షయ్ మిత్రాస్"లో నమోదు కోసం నా భారత్ వాలంటీర్లను సమీకరించడం మెగా రక్తదాన కార్యక్రమం

NVBDD: 1 అక్టోబర్ రక్తదానం లక్ష్యం: దేశవ్యాప్తంగా 1 లక్ష యూనిట్ల రక్తం సేకరణ ప్రైవేట్ రంగం భాగస్వామ్యంప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లను భాగస్వామ్యం పోషన్ మాహ్‌తో కన్వర్జెన్స్ లి మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని అన్ని అంగన్‌వాడీలలో WCD నేతృత్వంలోని పోషకాహార ప్రయత్నాలతో సమకాలీకరించడం తల్లులు, పిల్లలు, యుక్తవయస్కుల పోషకాహారాన్ని సంయుక్తంగా పరిష్కరించడం ఈ మెగా హెల్త్ క్యాంపు లను ఉపయోగించుకొని వైద్య సేవలు ఉచితంగా పొంది ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీని అమలు చేయాలని రేవంత్ సర్కార్ కి విజ్ఞప్తి



- మహేశ్వరం మండల కేంద్రంలో... ఎమ్మార్వో కి వినతి పత్రం
- రైతుబంధు రైతు రుణమాఫీ చేసిన విధంగా.. పింఛన్లు పెంచాలి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ.

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో...22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురు చూస్తున్న వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి పరిపాలించే నైతిక అర్హత లేదని, పెన్షన్ పెంచి కొత్త పెన్షన్లు మంజూరు చేసేంత వరకు రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ ఉద్యమం కొనసాగుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెన్షన్లు పెంచాలి అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో కార్యాలయాన్ని పెన్షన్ దారులతో ముట్టడించడం జరిగింది. ఈ ముట్టడి ఆందోళన మహాధర్నాకు ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ .. "2023 ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ 6000/- వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ 4000/- పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న పెన్షన్లు ఏడు సంవత్సరాలుగా కొత్త పెన్షన్లు మంజూరు కాక, పెన్షన్ మీదనే ఆధారపడి జీవించే నిస్సహాయులైన పేదవర్గాల గోస నీకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. భూస్వాములకు రైతు బంధు, రైతు రుణ మాఫీ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత పేదలు, ఏ ఆధారం లేని వారైనా వికలాంగులు వృద్ధులు వితంతువుల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని మండిపడ్డారు. 22 నెలల నుంచి పెన్షన్ దారులను దగా చేస్తున్న ఒక్క మాట కూడా మాట్లాడని ప్రతిపక్షాలు, పార్టీలు ఈ రాష్ట్రంలో ఉన్నాయని వీరికి వాళ్ళ వర్గ ప్రయోజనాలు తప్ప పేదల బాధలు పట్టవని విమర్శించారు. పెన్షన్ పెంచేంతవరకు పోరాటం ఆగదని ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధమే కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికే మంద కృష్ణ మాదిగ పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా కూడా చలనం లేదని అందుకే ఇక ప్రత్యక్ష పోరాటంలోకి పెన్షన్ దారులు వచ్చారని అన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి చేశామని అలాగే ఈ నెల 20 న అన్ని గ్రామ పంచాయితీల వద్ద వందలాది మందితో మహాధర్నాలు చేస్తామని, తరువాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రహదారులను దిగ్బంధం చేస్తామని, అయినా ప్రభుత్వం స్పందించకపోతే లక్షలాది మందితో అక్టోబర్ రెండో వారంలో 30 లక్షల మందితో చలో హైదరాబాద్ పెన్షన్ దారుల మహాగర్జన సభ నిర్వహించి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామని పోరాటాల ద్వారానే ప్రభుత్వ మెడలు వంచి పెన్షన్లు సాధించుకుంటామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్లు పెంచాలి. అలాగే నూతన పెన్షన్ మంజూరు చేయాలి లేని యెడల కాంగ్రెస్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ధర్నా అనంతరం పెన్షన్లకు సంబంధించి పను డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ నరేష్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎమ్మేస్పీ మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, మండల సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ మాదిగ, జంగయ్య మాదిగ,, బక్కని అశోక్ మాదిగ, రాజు మాదిగ, చంద్రయ్య, పెన్షన్ దారులు బక్కని లావణ్య, బచ్చు మల్లమ్మ, కొండని ఎల్లమ్మ, పెండ్యాల గణేష్, రావుగల్ల చంద్రయ్య, డప్పు వెంకటమ్మ, ఎర్ర యాదమ్మ, బుచ్చమ్మ వృద్ధులు వితంతువులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

- 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి.
- స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఈఓ.
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.




**నేటి సాక్షి వికారాబాద్ :** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని, ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్, 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని, ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లో 2002 ఓటరు జాబితా ను 2025 ఓటరు జాబితా తో సరి చూసుకొని త్వరగా మ్యాపింగ్ ప్రక్రియ ను పూర్తి చేయాలనీ ఈ ఆర్ ఓ లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ట్రేని కలెక్టర్ హార్స్ చౌదరి, డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, ఎన్నికల విభాగం సూపరింటెండ్ నెమత్ హాలీ తదితరులు పాల్గొన్నారు.

# తిరునగర్ మల్లేశ్వరి, భాస్కర్ చిత్ర పటాలకు నివాళులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్వర్గీయలు తిరునగర్ గంగాధర్ సతీమణి ఇటీవల పరమవధించారు. ఈ సందర్భంగా సోమవారం నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి తిరునగర్ మల్లేశ్వరమ్మ స్వగృహం వద్ద ఆమె చిత్ర పటానికి నివాళులర్పించి, వారి తనయులు మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ ను పరామర్శించారు. జర్నలిస్ట్ భాస్కర్ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ : టివి5 రిపోర్టర్, స్వర్గీయలు భాస్కర్ దశ దిన కర్మ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్ లు పాల్గొని, భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, భాస్కర్ పిల్లలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు, జర్నలిస్టులు, ప్రజా సంఘాల నేతలు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

### స్కావెంజర్స్ నిధుల స్కాంపై అధికారులు చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రవీణ్ డిమాండ్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రవీణ్ మాట్లాడుతూ...భారత విద్యార్థి ఫెడరేషన్( స్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరం మోడల్ స్కూల్ లో జరుగుతున్న అన్యాయంపై ప్రజా దర్బార్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత కి మరియు అడిషనల్ డీఈవో పూర్ణచంద్ర కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది పాఠశాల ప్రిన్సిపల్ ఇష్టానుసారంగా పాఠశాలకి వస్తున్నారు కనీసం సమయం పాటించకుండా వెళ్ళిపోతున్నారు. పాఠశాలకు పెద్దదిక్కుగా ఉన్న ప్రిన్సిపల్ సమయం పాటించకుండా ఉంటే తోటి ఉపాధ్యాయులు ఏ విధంగా ఉంటారని ప్రశ్నించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య లో నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద స్కావెంజర్ల జీతాల కోసం వచ్చే నిధుల్లో అవకతవకలు జరిగి నట్లు కనిపిస్తుందని చెప్పారు. ఈ పాఠశాలలో 825 మంది విద్యార్థు లున్నారు. వీరి సంఖ్యకు అనుగణంగా 2024 ఆగస్టు నుంచి నెలకు రూ. 20 వేల చొప్పున స్కావెంజర్ల జీతాల కోసం ప్రభుత్వం నుంచి విడుదలవుతున్నాయి. ఇద్దరు స్కావెంజర్లను నియమించి వారికి రూ. 10 వేల చొప్పున ఇవ్వాల్సి ఉండగా రూ. 7 వేల చొప్పున ఇస్తూ రూ. 6 వేలు పక్కదారి పట్టిస్తున్నారని చెప్పారు మిడ్ డే మీల్స్ లో కూడా అవకతవకలవుతున్నాయని వారికి వివరించారు వెంటనే ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎరుపుల తరంగ్, జిల్లా కమిటీ సభ్యులు సిద్ధు, తరుణ్,రాహుల్, కిరణ్, భారత్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా.

### జిల్లా ఇన్చార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ.



**నేటి సాక్షి ప్రతినిధి వికారాబాద్ :** తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మహాధర్నా ఇచ్చిన హామీ ప్రకారంగా వికలాంగులకు పెన్షన్లు వృద్ధులకు పెన్షన్లు పెంచుతామని 20 నెలలు కావస్తున్న నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెన్షన్లు పెంచాలని వికలాంగులు చేయుట పింఛన్దారులు వృద్ధులు వితంతులు పెన్షన్ దారులు ఈ మహా ధర్నాకు ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా ఇన్చార్జి దుడ్డు రామకృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి గ పెన్షన్లు వికలాంగులకు 4000 నుంచి 6000 పెంపు వృద్ధులకు 2000 నుంచి 4000 పెంపు కండరాలక్షిణ్యత కలిగిన వారికి 15000 పెంచాలని దుడ్డు రామకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కిష్టయ్య మాదిగ మండల మహిళా నాయకురాలు పద్మ రెడ్డి సునీత, రాములు మాదిగ పెన్షన్ దారులు వృద్ధులు వితంతుల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లలో చోరీ చేసిన దొంగ అరెస్టు



**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో పలు ఇండ్లల్లో చోరీలకు పాల్పడిన వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.అతని నుంచి వెండి ఆభరణాలు,బంగారం స్వాధీనం చేసుకున్నారు.కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి,రూరల్ సీఐ లింగా ప్రతాప్,ఎస్సై నవీన్ కుమార్ తో కలిసి సోమవారం విలేకరులకు కేసు వివరాలు వెల్లడించారు.మండల పరిధిలోని ఖానపురం గ్రామానికి చెందిన బండ్ల భాస్కర్ గ్రామ పంచాయితీ వర్కర్ గా పని చేస్తున్నాడు.ఇటీవల తల్లితండ్రులు మరణించడం తోపాటు కుటుంబ పోషణ భారమై అప్పుల ఉబిలో కూరుకుపోయాడు.కుటుంబ పోషణ, ఈఎంఐకు డబ్బులు సరిపోక నేర ప్రవృత్తికి తెరలేపాడు.రోజువారి గ్రామపంచాయతీ వర్కర్ గా పని చేస్తూనే ఇళ్లల్లో ఎవరు లేని సమయాల్లో చోరీలకు పాల్పడ్డాడు.ఈ క్రమంలో గత 18 నెలల క్రితం ఓ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు తిరిగి మూడు నెలల క్రితం వరుసగా గ్రామంలోని నాలుగు ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు.దొంగతనం చేసిన బంగారు ఆభరణాలలో కొంత కోదాడ పట్టణంలో గల ఎస్బిఎఫ్సి గోల్డ్ ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులు తన ఖర్చులకు వాడుకున్నాడు.తన వద్ద మిగిలిన దొంగ బంగారాన్ని సోమవారం తిరిగి తాకట్టు పెడదామని కోదాడకు వెళ్లే క్రమంలో ఖానాపురం గ్రామంలో గల రామాలయం ముందు నిలబడి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి పారిపోతుండగా పోలీస్ వారికి అనుమానం వచ్చి పోలీసులు అతని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు భాస్కర్ వద్దనుండి 30.94 గ్రాముల బంగారు ఆభరణాలను,180.06 గ్రాముల వెండి ఆభరణాలను అదేవిధంగా ఎస్బిఎఫ్సి గోల్డ్ ఫైనాన్స్ లో పెట్టిన 28.21 గ్రాముల బంగారు ఆభరణాలను,నిందితుడి మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.18 నెలల క్రితం ఓ ఇంట్లో దొంగతనం చేసిన రూ.3వేలు నగదు మినహా నాలుగు ఇండ్లలో దొంగతనానికి గురైన బంగారం,వెండి ఆభరణాలను,ఆభరణాలు సుమారు రూ.6,18,000వేలు ఉంటుందన్నారు.దొంగను పట్టుకోవడంలో రూరల్ సీఐ ప్రతాప్ లింగం ఆధ్వర్యంలో అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్,సిబ్బంది మాదాసు రామారావు,ఏ.నిరంజన్,పి.ఏడు కొండలు,సి.హెచ్. నరసింహరావు చాకచక్యంగా వ్యవహరించడం పట్ల ఆయన అభినందన తెలుపుతూ త్వరలో రివార్డులను ప్రకటిస్తామని తెలిపారు.

# సంతకాల సేకరణ

**నందికొట్కూరులో కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని కోరుచూ**




**నేటి సాక్షి నందికొట్కూరు(సెప్టెంబర్-15) :** కర్నూలు జిల్లా కు మాజీ ముఖ్యమంత్రి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని నందికొట్కూరు పట్టణంలో దామోదరం సంజీవయ్య సాధన సమితి అధ్యక్షుడు గా వున్న నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తేనె. నాగరాజు, పాములపాడు మండల అధ్యక్షులు- ఎస్.షేక్షావలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, ఇతర నాయకులు మనోహర్, ఏళ్ళనాయుడు ఇంతియాజ్, జిల్లా నాయకులు సుంకన్న గౌడ్, శ్రీరామ్, మద్దిలేటి,మౌలాలి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, మద్దతుగా సంతకాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా కు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని నందికొట్కూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు ఆయా మండలాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎందుకు అంటే ఆయన అవినీతి లేని నాయకుడు, ఏఐసీసీ అధ్యక్షుడుగా రెండు పర్యాయాలు పనిచేసి, కేంద్ర మంత్రి గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా, మంత్రిగా యెనలేని సేవలు అందించిన నాయకుడు అని, వృదులకు పెన్షన్ స్కీమ్ తీసుకొచ్చాడని, బీసీ లకు రిజర్వేషన్ తీసుకొని వచ్చి,అన్ని వర్గాల వారికి మేలు చేసిన గొప్ప నాయకుడు దామోదరం సంజీవయ్య అని నందికొట్కూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తేనే నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# భాస్కర్ లేని లోటు తీర్చలేనిది.

**డా. ముప్పారామారావు:**

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 15 :** గత 25 సంవత్సరాలుగా మీడియా రంగంలో విశేష కృషిచేసిన దండ భాస్కర్ లేని లోటు పూడ్చ లేనిదని జనవిజ్ఞాన వేదిక జాతియ కన్వీనర్ డాక్టర్ ముప్పా రామారావు అన్నారు. సోమవారం స్థానిక మిర్యాలగూడలో భాస్కర్ దశదిన ఖర్మలో పాల్గొని మాట్లాడారు. చిన్న తనమునుండే సామాజిక భావజాలం కలిగి ఉన్న భాస్కర్ మీడియా రంగంలో కూడా సామాజిక అంశాల పట్ల ప్రజలను అప్రమత్తం చేశారని నిజాలను నిర్భయంగా చెప్పగలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, డేగ వీటి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ ప్రతాప్ నకిరేకంటి కిరణ్ ధారం మల్లేష్ యాదవ్, వేణు తదితరులు ఉన్నారు

# సీఎంఆర్ఎఫ్ తో పేదలకు వరం- కేఎల్ఆర్

- కాంగ్రెస్ హయాంలో వేలాది కుటుంబాలకు చెక్కులు
- సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబుకు కిచ్చెన్న ధన్యవాదాలు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేలాది కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాల యంలో 50 మంది రోగులకు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పేద రోగుల శస్త్ర చికిత్సలు, వైద్యానికి అత్యధికంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల కార్పొరేట్ వైద్యం అందిస్తూనే... అందని వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా కుటుంబాలకు సాంత్వన చేకూర్చుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యం తోపాటు గూడు లేని ప్రతీ పేదోడికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్నామని కేఎల్ఆర్ గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు కిచ్చెన్నగారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధితోపాటు ఆరు గ్యారెంటీలు, మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. త్వరలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇందిరమ్మ కమిటీలు, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు ఇంటి వద్దకే వచ్చి రోగులకు అందజేస్తారని లక్ష్మారెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, మహిళా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, యువజన కాంగ్రెస్ నేతలు, రోగుల కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షన్ల పెంపు కోసం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా




**నేటి సాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గన్నేరువరం మండల కేంద్రం లో వృద్దులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, బీడీ, కార్మికులు తో తహసీల్దార్ కార్యాలయం ముట్టడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే వృద్ధులకు వితంతువులకు మరియు వికలాంగులకు 2000. నుంచి 4000 వికలాంగులు 4000 నుంచి 6000 వరకు ఆరు నూరైనా నూరు ఆరైనా ఈ సూర్యుడు అటు పొడిచిన ఆ సూర్యుడు ఇటు పొడిచిన అని మాట్లాడిన ముఖ్యమంత్రి అధికారం లోకి రాగానే వెంటనే పెన్షన్ లు పెంచుతానని చెప్పి 22 నెలలుగా కావస్తున్న ఇప్పటివరకు వాళ్లను పట్టించుకున్న మానవుడు లేడు.ఇది మా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అమలు, పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఏ విధమైన మేనిఫెస్టో పెట్టిన అప్పన్లు అదే విధంగా అమలు పార్చడం జరుగుతుంది పక్క రాష్ట్రం నైనా చూసి నేర్చుకొని వృద్దులు వికలాంగులు ఒంటరి మహిళలు వితంతులు బీడీ నేత కార్మికుల పెన్షన్ మరియు కొత్త పెన్షన్ లు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. సోమవారం రోజున తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ వినతి పత్రం అందజేశారు. వి హెచు పిస్ మండల అధ్యక్షులు కొలుపుల మహేందర్ పటేల్ ఎమ్మార్పీఎస్ మండ అధ్యక్షులు రేపాక బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ ఆడెపు నర్సయ్య మాదిగ ఎంఎస్ పి మండల అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ ఈ కార్యక్రమం లో కళ్ళేపెల్లి సురేష్ మాదిగ కళ్లేపల్లి కొమురయ్య మాదిగ వెదిరి పర్శరాములు మాదిగ మరియు వివిధ గ్రామాల వృద్దులు, వికలాంగులు ఒంటరి మహిళలు, వితంతులు,బీడీ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పించన్దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు.
- నవాబ్ పేట్ మండల ఇంచార్జి సుధాకర్ మాదిగ.




**నేటి సాక్షి వికారాబాద్/నవాబ్ పేట్:** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మహాధర్నా సోమవారం ఏం ఆర్ పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి ఆధ్వర్యంలో లో వికలాంగుల పెన్షన్ 6000చేయూత పెన్షన్ దారుల పెన్షన్ 4000కొత్త పెన్షన్ లు మంజూరు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తూ నవాబుపేట్ మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్ప రాణి మాదిగ మండల ఇంచార్జి సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతు. రేవంత్ రెడ్డి వికలాంగులకు చేయూత పెన్షన్ పెంచడం లో నిర్లక్ష్యంవహిస్తే ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తాం అన్నారు అనంతరం డిప్యుటీ తహసీల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట వికలాంగుల ధర్నా



- బాలాపూర్ మండల కేంద్రంలో.. ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట వికలాంగుల ధర్నా

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బాలాపూర్ మండల్ కార్యాలయం ముందు పెన్షన్ పెంచాలని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మహా ధర్నాను విజయవంతం చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి బోర్ర రవి మాదిగ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల్ కన్వీనర్ వంక ప్రభాకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డీకే నరసింహ మస్కూరు సుధాకర్ అన్న జనార్ధన్ పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధమే - అధికార పార్టీ పెంచదు ప్రతిపక్షం అడగదు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి నేటికీ 22 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకపోవడం ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలకు కొద్ది పెండింగ్లో ఉన్న పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలాపూర్ తాసిల్దార్ కి డిటి కి వేరువేరున వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి పెన్షన్దారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్లు పెంచకపోతే పెన్షన్ దారుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి పెన్షన్లు పెంచాడని గుర్తు చేశారు. ప్రతి నెల ఒకటో తారీకునే పెన్షన్లు ఇస్తున్నాడని చంద్రబాబు నాయుడుని అభినందించారు.రేవంత్ రెడ్డి చంద్రబాబు నాయుడు ని చూసి నేర్చుకోవాలని గుర్తు చేశారు. ఇప్పటికైనా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల బాలాపూర్ దివ్యాంగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల కామాచి మహేష్ ఉపాధ్యక్షులు అల్లం రామకృష్ణ లీగల్ అడ్వైజర్ ప్రేమ్ కుమార్ విజయకుమార్ లింగస్వామి చాగంటి పుల్లయ్య కొండమీద శ్రీనివాస్ రవి చంద్రశేఖర్ నవీన్ నరసింహ అంజి కుమార్ కల్పనా శీను దుర్గ జంగమ్మ మూర్తి ప్రవీణ్ సురేష్ కల్పన చంద్రకళ విజయ్ కుమార్ సురేందర్ శేఖర్ సంతోష్ శేఖర్ భాస్కరాచారి విజయ్ కుమార్ ప్రభాకర్ శేఖర్ సత్యనారాయణ గజేందర్ బాలమణి సురేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు